ప్రజాశక్తి

బుధవారం 7 జూన్ 2023 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల



తండ్రికి అంత్యక్రియలు నిర్వహిస్తున్న కుమార్తె అంజలి

కూతురే..కొడుకై..

- తండ్రికి కుమార్తె అంత్యక్రియలు
- సోపిరాలలో ఘటన

ప్రజాశక్తి-చినగంజాం


కూతురే కొడుకై తండ్రికి అంత్యక్రియలు నిర్వహించిన ఘటన చినగంజాం మండలం లోని సోపిరాలలో మంగళవారం జరిగింది. చదువు, ఉద్యోగం, టెక్నాలజీలో పురుషులకు ధీటుగా మహిళలు దూసుకుపోతున్నా.. పితృకర్మల విషయాల్లో స్త్రీలపై ఆంక్షలు అలాగే ఉన్నాయి. ఇలాంటి సందర్భంలో ఓ కుమార్తె తండ్రికి అంతిమ సంస్కారాలు నిర్వహించి.. కొడుకు లేని లోటును తీర్చింది.

సోపిరాల గ్రామానికి చెందిన తుమ్మల పెంట వెంకటరావు(64) అనారోగ్యంతో సోమ వారం మృతిచెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుమార్తెలిద్దరికీ వివాహాలు కూడా అయ్యాయి. ఈ నేపథ్యంలో పెద్ద కుమార్తె అంజలి సంప్రదాయబద్ధంగా తన తండ్రి మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించింది. అంతిమయాత్రకు ముందు నడవడంతో పాటు చితికి నిప్పంటించి.. తండ్రి రుణం తీర్చుకుంది. కుమారుడు లేడని బాధపడే తల్లిదండ్రులు తమ కూతురు అన్ని బాధ్యతలూ నిర్వహించేలా తగిన ప్రోత్సాహం, సామాజిక మద్దతు ఇస్తే.. ఆ బాధ నుంచి విముక్తి అవుతారని పలువురు చర్చించు కున్నారు.

కొండపి నియోజకవర్గంలో

వైసిపి వ్యూహమేంటి?

- ఎమ్మెల్యే స్వామి ఇంటి ముట్టడి పిలుపుతో ఉద్రిక్తతలు
- ఆరోపణలు నిరూపించాలని స్వామి డిమాండ్‌పై మౌనమేల.?
- రాజకీయ ఆధిపత్యం కోసమే ఈ వ్యూహమంటూ చర్చ
- రావివారిపాలెంలో అంగన్‌వాడీ హత్యతో దారి తప్పిన శాంతిభద్రతలు



టంగుటూరులో చెంబులతో నిరసన ర్యాలీలో పాల్గొన్న వైసిపి శ్రేణులు (ఫైల్)

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఇప్పటివరకూ ప్రశాంతంగా ఉన్న కొండపి నియోజకవర్గంలో రాజకీయ ఆగడాలు పెరిగాయి. దాడులు, ప్రతికార దాడులు ముందుకు వచ్చాయి. హత్యలు చోటుచేసుకుంటున్నాయి. పెద్దగా ఫ్యాక్షన్ స్వభావం కూడా లేని గ్రామాల్లో ఇప్పుడు రాజకీయ చిచ్చులు పెరుగుతున్నాయి. ఇందుకు కారకులు ఎవరు? ఆజ్యం పోస్తున్నదెవరు? పాలక, ప్రతిపక్షపార్టీల పాత్ర ఏమిటి? పోలీసుల వైఫల్యం ఎలా ఉందనే కోణంలో చర్చ సాగాల్సిన అవసరం ముందుకు వచ్చింది. వ్యవసాయంపైనే ఎక్కువగా ఆధారపడిన ఈ నియోజకవర్గంలో రైతులతో పాటు ఎస్సీలూ అధికంగానే ఉన్నారు. అదే కారణంతో ఎస్సీ రిజర్వు నియోజకవర్గంగా మారింది.

ఇటీవల వరకూ నియోజకవర్గంలో పెద్దగా గొడవలు లేవు. కొద్దోగొప్పో ఫ్యాక్షన్ స్వభావం ఉన్న మర్రిపూడి మండలంలోనూ ఇటీవల కాలంలో రాజకీయ తగవులు లేవు. తాజాగా చోటుచేసుకుంటున్న కవ్వింపు వ్యవహారాలు నియోజకవర్గం మొత్తాన్ని గందరగోళంలో పడేశాయి. కొన్ని సంఘటనలు శాంతిభద్రతలకు సవాలుగా మారాయి. పాలకపక్ష నేతల చర్యలను అడ్డుకోవడంలో పోలీసుల మెతకవైఖరే ఇందుకు కారణంగా భావించక తప్పదు. ఇక్కడ పాలకపక్షం రాజ కీయ వ్యూహంతో ముందుకుపోవడమే ప్రస్తుత ఉద్రిక్తతలకు కారణాలుగా విశ్లేషిస్తున్నారు. నియోజకవర్గంలో పట్టున్నందున ప్రతిపక్షం కూడా ధీటుగానే స్పందిస్తోంది. దీంతో ఇక్కడ రెండు పార్టీల నడుమ ఉనికి పోరు తీవ్రంగానే ఉంది. తాజా ఘటనలకు కారణాలను విశ్లే షిస్తే.. వైసిపి దుందుడుకు చర్యలే కారణంగా చెబుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో మరుగుదొడ్లలో అవినీతి జరిగిందని వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు చెంబులతో ఎమ్మెల్యే ఇంటి ముట్టడికి పిలుపునిచ్చారు. ఒక దళిత ఎమ్మెల్యే ఇంటిని ఇలా ముట్టడించడానికి పిలుపు ఎంతమేరకు సబబు? పైగా పాలకపక్షంలో ఇన్‌ఛార్జిగా ఉన్న నేత.. ఆయన కూడా అదే సామాజికవర్గానికి చెందిన వారై ఉన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యలపై ఆందోళనలు చేపట్టడానికి ఇక్కడ సామాజిక అంశం కూడా చర్చ తేవాల్సిన అవసరం లేదు. ఇక్కడ ▶ 3లో

రిమ్స్ వద్ద ఉద్రిక్తత

- హనుమాయమ్మ కుటుంబానికి న్యాయం చేయాలి
- రూ.కోటి ఎక్స్‌గ్రేషియా, ఉద్యోగం ఇవ్వాలి
- నిరసనలో కుటుంబసభ్యులు, టిడిపి నేతల డిమాండ్



నిరసనలో పాల్గొన్న కుటుంబసభ్యులు, టిడిపి నేతలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు రిమ్స్ వద్ద మంగళవారం ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ప్రభుత్వం తమకు న్యాయం చేసే వరకు హనుమాయమ్మ భౌతికకాయానికి పోస్టుమార్టం చేయనివ్వ బోమని కుటుంబసభ్యులు భీష్మించుకు కూర్చొ న్నారు. నిరసన కార్యక్రమంలో మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు, కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా బాలవీరాంజనేయస్వామిని లోపలికి అనుమతించకపోవటంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఒంగోలు డిఎస్‌పి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

టంగుటూరు మండలం రావివారిపాలెం లో అంగన్‌వాడీ కార్యకర్తల సవలం హను మాయమ్మ కుటుంబాన్ని ఆదుకోవాలని, కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. ఒంగోలు రిమ్స్ వద్ద కుటుంబసభ్యులు నిరసన కార్యక్రమానికి దిగారు. నిరసనలో టిడిపి మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు, కొండపి ఎమ్మెల్యే బాలవీరాంజ నేయస్వామి పాల్గొన్నారు. వాళ్లు మాట్లాడుతూ హత్య చేసిన సవలం కొండలరావును వైసిపికి చెందిన వ్యక్తి కావటంతో ఇప్పటివరకు అరెస్టు చేయలేదని విమర్శించారు. టిడిపి మాజీ మంత్రి ఆనంద్‌బాబును లోపలికి అను మతించకపోవటంతో వారు కూడా అక్కడ ఉన్న పోలీసు అధికారులతో వాగ్వివాదానికి దిగారు. టిడిపి అధినేత ఆదేశాల మేరకు తాము కుటుంబసభ్యులను పరామర్శించేందుకు వచ్చామని, ప్రభుత్వం బాధిత కుటుంబానికి స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ తరపున హనుమాయమ్మ కుటుంబానికి రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.

బాధితులతో ఒంగోలు ఆర్డీవో చర్చలు

హనుమాయమ్మ కుటుంబసభ్యులతో ఒంగోలు ఆర్డీవో విశ్వేశ్వరరావు చర్చలు జరిపారు. ఇదే సమయంలో మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు, కొండపి ఎమ్మెల్యే డిబివి స్వామి ఆర్డీవోతో మాట్లాడుతూ కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మానవతా దృక్పథంలో ఎక్స్‌గ్రేషియా అందిస్తామని, బాధితులను ఆదుకుంటామని చెప్పటంతో వారు ససేమిరా అన్నారు. కలెక్టర్ దినేష్ కుమార్‌తో మాట్లాడి కుటుంబాన్ని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం హనుమాయమ్మ భౌతికకాయానికి పోస్టుమార్టం నిర్వహించి స్వగ్రామానికి తరలించారు. కార్యక్రమంలో హనుమాయమ్మ బంధువులు పాల్గొన్నారు.

వికలాంగుల

సంక్షేమం కోసమే పథకాలు

కలెక్టర్ రంజిత్‌బాషా



మూడు చక్రాల మోటారు వాహనాలను అందజేస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

వికలాంగుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలుచేస్తోందని కలెక్టర్ రంజిత్‌బాషా అన్నారు. బాపట్ల జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవద్ధుల సహాయ సంస్థ ఆధ్వర్యంలో మూడు చక్రాల మోటారు వాహనాల పంపిణీ కార్యక్రమం కలెక్టరేట్ ఆవరణలో మంగళవారం జరిగింది. జిల్లాలోని 47 మంది వికలాంగులకు రూ.56.64 లక్షల విలువైన మూడు చక్రాల మోటారు వాహనాలను కలెక్టర్ రంజిత్‌బాషా, బాపట్ల, చీరాల శాసనసభ్యులు కోన రఘుపతి, కరణం బలరామకష్ణమూర్తి, ఏపీ డిఏఎస్‌సిఏసి ఛైర్‌పర్సన్ ముంతాజ్ పఠాన్, జిల్లా మేనేజర్ జి.అర్చన ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అర్హులైన వికలాంగులందరికీ మూడు చక్రాల మోటారు వాహనాలను అందజేయడానికి ప్రభుత్వం కషి చేస్తోందని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి చెప్పారు. అవసరమైన లబ్ధిదారులందరికీ వాహనాలు అందజేస్తున్నామన్నారు. ఏపీ డిఏఎస్‌సిఏసి ఛైర్‌పర్సన్ ముంతాజ్ పఠాన్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు రాష్ట్ర ముఖ్యమంత్రి గొప్ప మేలు చేశారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీ మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. నామినేటె పదవులలోనూ అందరికీ సమానత్వం కల్పించారన్నారు. వికలాంగులకు ఉచితంగా మోటర్ వాహనాలను పంపిణీ చేయడం సంతోషదాయకమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1550 మోటార్ వాహనాలను పంపిణీ చేస్తుండగా ప్రతి నియోజకవర్గానికి 10 వాహనాలు కేటాయించినట్లు చెప్పారు. జిల్లా మేనేజర్ జి.అర్చన మాట్లాడుతూ వికలాంగులకు విలువైన వాహనాలను ప్రభుత్వం పూర్తిగా ఉచితంగా అందచేసినట్లు తెలిపారు. ఒక్కొక్క వాహనం విలువ రూ.1.20 లక్ష చొప్పున మొత్తం రూ 56,64,000 విలువైన వాహనాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, వివిధ శాఖల అధికారులు, వికలాంగులు పాల్గొన్నారు.

ఆర్‌బికె సందర్శన

పెద్దారవీడు : మండల పరిధిలోని దేవరాజు గట్టు రైతు భరోసా కేంద్రాన్ని ఎ.ఒ అధికారి కె.బుజ్జిబాయి మంగళవారం సందర్శించారు. అనంతరం ఆర్‌బికె పరిధిలోని శివాపురం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. రైతులు సాగు చేసే పంటల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నకిలీ విత్తనాలు, పురుగుమందులు పట్ల రైతులు తగు జాగ్ర తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో విఎస్ఎ చిన్న, రైతులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO 45/2019

గాలెబోయిన రాజమ్మ ..వాది
వర్సెస్
కట్టా రాములు మరియొకరు ..ప్రతివాదులు
To
1వ ప్రతివాది
కట్టా రాములు తండ్రి చిన్న వెంకటయ్య
వయస్సు 50 సంవత్సరాలు, హిందూ, వ్యవసాయం,
నివాసం పాలకవీడు గ్రామం, రాచర్ల మండలం,
ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.
2వ ప్రతివాది
కట్టా వెంకటేశ్వర్లు తండ్రి రాములు
వయస్సు 30 సంవత్సరాలు, హిందూ, వ్యవసాయం,
నివాసం పాలకవీడు గ్రామం రాచర్ల మండలం,
ప్రకాశం జిల్లా,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.

పై నెంబరు దావాలో వాది మీ నుండి పరిహారం రాగోరి పై దావా దాఖలు చేసినందున, సదరు దావాలో నీవు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 14-06-2023న వాయిదా వుండినది. కావున నీవు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు నీవు స్వయంగా కానీ, లేదా నీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో నీ పరోక్షమందు సదరు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
గిద్దలూరు
తేదీ 06-06-2023 ఇట్లు
శ్రీ తురగా ఈశ్వర అంజనీకుమార్,
శ్రీ బి.డి గిరి,
వాది పరం అడ్వకేట్స్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా,
ఆంధ్రప్రదేశ్

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు - బాపట్ల
SOP NO: 34/2022

Between
దేగల పద్మావతి అండ్ అదర్స్ ....పిటీషనర్స్
మరియు
ది చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అండ్ అదర్స్
....రెస్పాండెంట్స్ (ప్రతివాదులు)

పై తెలిపిన కోర్టులో వాదులు సక్సేషన్ సర్టిఫికెట్ కొరకై.. పిటీషన్ దాఖలు చేసినారు. సదరు పిటిషన్ లో లేటు దేగల శ్రీనివాసరావు గారికి రావలసిన డెత్ బెనిఫిట్స్ పై వాదులు లేటు దేగల శ్రీనివాసరావు గారికి లీగల్ హైయర్స్ అని, లేటు దేగల శ్రీనివాసరావు 23-11-2019 చనిపోయి నాడని, లేటు దేగల శ్రీనివాసరావు గారి డెత్ బెనిఫిట్స్ మచిలీపట్నం Z.P. ఆఫీసులో ఉన్నాయని లేటు దేగల శ్రీనివాసరావు గారికి వారసులు మేమే అని, దేగల శ్రీనివాసరావు గారి డెత్ బెనిఫిట్స్ తీసుకొనుటకు సక్సేషన్ సర్టిఫికెట్ కొరకు పై కోర్టు లో వాదులు పిటిషన్ దాఖలు చేసినారు. సదరు పిటీషన్ పై ఎవరికైనా ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల ది.26-6-2023 ఉదయం 10:30 గం.లకు స్వయంగా గాని లాయరు గారి ద్వారా గాని పై కోర్టులో తమ అభ్యంతరములు తెలియజేయవలెను. లేని ఎడల పిటీషనర్సుకు అనుకూలముగా తీర్మానించబడును.

వాయిదా : 26-6-2023
ఇట్లు
నత్తల వర్ధన్
అడ్వకేట్ పొన్నూరు.

ఉపాధి పనులు పరిశీలన

యర్రగొండపాలెం : మండల పరిధిలోని గంగుపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను ఎపిఒ శైలజ మంగళవారం ఆక స్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎపిఒ పని ప్రదేశంలో అధికారులు కల్పిస్తున్న సౌకర్యాల గురించి కూలీలను అడిగి తెలుసుకున్నారు.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఏ.నెం:597/2019
ఓ.ఎస్.నెం :271/2019

గుట్లపల్లి వెంకటరమణమ్మ ...వాది
వర్సెస్
కొణిదెల వెంకయ్య వగైరా ... ప్రతివాది.
To,
D2 మరియు R2 కొణిదెల శ్రీనివాసరావు,
తండ్రి కొండయ్య, అయ్యపు రాజుపాలెం గ్రామం,
మర్రిపూడి మండలం, ప్రకాశం జిల్లా.

నోటీసు

వాది దావా షెడ్యూలు భూముల గురించి పర్మినెంట్ ఇంజక్షన్ నిమిత్తం దావా నెం:272/2019 పై వారి కోర్టులో దావా చేసి టెంపరరీ ఇంజక్షన్ నిమిత్తం ఐ.ఏ.నెం:597/2019 నెంబర్ న పిటిషన్ దాఖలు చేయగా రెండు వ్యాజ్యములలో మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు మీకు ఎన్ని మార్లు నోటీసులు పంపించినను మీకు చేరనందున మీ హాజరు నిమిత్తం పై రెండు వ్యాజ్యములలో తేది:05-07-2023కి వాయిదా వేసి ఉన్నారు. కావున సదరు తేదీన ఉదయం గం.10:30 ని. మీరు స్వయంగా గాని మీ లాయర్ ద్వారా కానీ శ్రీ కోర్టు వారి ముందు హాజరై పై నెంబరు రెండు వ్యాజ్యములలో మీ అభ్యంతరములు తెలుపుకొన వలెను. లేని యెడల పై నంబరు రెండు వ్యాజ్యములను శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
పొదిలి
వాయిదా తేదీ: 05-07-2023 ఇట్లు
ఉడుముల లక్ష్మిరెడ్డి, బి.ఏ,బి.ఎల్,
వాది తరుపు అడ్వకేట్
పొదిలి,ప్రకాశం జిల్లా.
సెల్ :9440202059

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఏ.నెం :595/2019
ఓ.ఎస్.నెం :270/2019

గుట్లపల్లి వెంకటేశ్వర్లు ...వాది
వర్సెస్
కొణిదెల వెంకయ్య వగైరా ... ప్రతివాది.
To,
D2 మరియు R2 కొణిదెల శ్రీనివాసరావు, తండ్రి కొండయ్య, అయ్యపు రాజుపాలెం గ్రామం, మర్రిపూడి మండలం, ప్రకాశం జిల్లా.

నోటీసు

వాది దావా షెడ్యూలు భూముల గురించి పర్మినెంట్ ఇంజక్షన్ నిమిత్తం దావా నెం:270/2019 పై వారి కోర్టులో దావా చేసి టెంపరరీ ఇంజక్షన్ నిమిత్తం ఐ. ఏ. నెం:595/2019 నెంబర్ నా పిటిషన్ దాఖలు చేయగా రెండు వ్యాజ్యములలో మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు మీకు ఎన్ని మార్లు నోటీసులు పంపించినను మీకు చేరనందున మీ హాజరు నిమిత్తం పై రెండు వ్యాజ్యములలో తేది:20-06-2023కి వాయిదా వేసి ఉన్నారు. కావున సదరు తేదీన ఉదయం గం.10:30 ని. మీరు స్వయంగా గాని మీ లాయర్ ద్వారా కానీ శ్రీ కోర్టు వారి ముందు హాజరై పై నెంబరు రెండు వ్యాజ్యములలో మీ అభ్యంతరములు తెలుపుకొన వలెను. లేని యెడల పై నంబరు రెండు వ్యాజ్యములను శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
పొదిలి
వాయిదా తేదీ: 20-06-2023 ఇట్లు
ఉడుముల లక్ష్మిరెడ్డి, బి.ఏ,బి.ఎల్,
వాది తరుపు అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ :9440202059

శ్రీ దరిశి సీనియరు సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ 578/2019, ఒ.ఎస్ 8/2015

అన్నారెడ్డి వెంకటేశ్వరరెడ్డి వగైరా .... పిటీషనర్లు/వాదులు
వెర్సెస్
రామిరెడ్డి మోపిరెడ్డి వగైరా - రెస్పాండెంట్లు/ప్రతివాదులు
ఆర్33. పంచిపేని శ్రీనివాసరావు, తండ్రి వెంకటేశ్వర్లరావు, ఒంగోలు టౌన్, ప్రకాశం జిల్లా.
ఆర్32. బొనిపల్లి అంజనేయవరప్రసాదు, తండ్రి శేషాద్రి, కారంచేడు, బాపట్ల జిల్లా
పై నెంబరు పిటీషనరు, పిటీషను పరిహారము కోరి మీపై పిటీషను దాఖలు చేసి ఉన్నారు. కనుక మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్నచో తే 15-06-2023 ది ఉదయం గం. 10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనవలె ను. లేకున్న మీకు పరోక్షముగా తీర్మానం కాబడును.
వాయిదా తేది: 15-06-2023.
స్థలం: దరిశి, ది: 06-06-2023
వడ్డమాని శ్రీనివాసశాస్త్రి, అడ్వకేట్
దరిశి, సెల్: 94401 09385

పొలం డాక్యుమెంట్స్ పోయినవి

బాపట్ల జిల్లా కారంచేడు మండలం తిమిడద పాడు గ్రామంకు చెందిన శిఖా భాస్కరరావు తండ్రి జాంబయ్య కు ప్రకాశం జిల్లా ముండ్లమూరు గ్రామపంచాయతీ పరిధిలోని వేంపాడు గ్రామ రెవెన్యూలోని సర్వే నెంబర్ 8/5,8/1లో గల 4.08 ఎకరాల పొలం కు చెందిన డాక్యుమెంట్లు 25-05-2023న ముండ్లమూరు సెంటర్లో సోడా తాగి తాసిల్దార్ కార్యాలయం వద్దకు వెళుతుండగా పోయినవి. ఎవరికైనా దొరికినచో ఈ కింది చిరునామాకు తెలియజేయగలరు.

శిఖా భాస్కరరావు, తండ్రి జాంబయ్య,
తిమిడదపాడు గ్రామం, కారంచేడు మండలం,
బాపట్ల జిల్లా, ఫోన్ నెంబర్ 7659839931.

ఒరిజినల్ రిజిస్ట్రేషన్ లింకు డాక్యుమెంట్ పోయినది

బాపట్ల జిల్లా చీరాల మున్సిపల్ పేరాల జి.బి.సి రోడ్డు డోర్‌నెంబర్ 21-1-84 లో కాపురస్తు రాలు కొణిజేటి వెంకటకృష్ణరావు గారి భార్య రజిత కి చెందిన సర్వేనెంబర్ 101/1 కి చెందిన 1052/1980 రిజిస్ట్రేషన్ నెంబరు గల ఒరిజినల్ లింక్ డాక్యుమెంటు ది 04-06-2023 తేదీన చీరాల గడియార స్తంభం సెంటర్లో జిరాక్స్ కోసం వెళుచుండగా మార్గమధ్యలో పోయినది దొరికిన వారు క్రింది చిరునామాకు చేర్చవలసినదిగా ప్రార్థన

మా చిరునామా
కొణిజేటి రజిత W/o వెంకటకృష్ణారావు
డోర్ నెం:- 21-1-84
జి.బి.సి రోడ్డు, పేరాల చీరాల బాపట్ల జిల్లా
సెల్ నెంబర్ 92478 83231

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఏ.నెం:341/2021
ఓ.ఎస్.నెం:117/2021

గుమ్మళ్ళ వెంకయ్య ...వాది
వర్సెస్
గుమ్మళ్ళ కృష్ణయ్య ... ప్రతివాది.
To,
D3. మాకినేని లక్ష్మమ్మ భర్త కృష్ణయ్య,
తండ్రి గుమ్మళ్ల పెద్ద శేషయ్య, R/O చిన మనగుండం గ్రామం, కొనకనమిట్ల మండలం, ప్రకాశం జిల్లా.

నోటీసు

వాది దావా షెడ్యూలు భూముల గురించి భాగ పంపక నిమిత్తం దావా నెం: ఓ. ఎస్:117/2021 పై వారి కోర్టులో దావా చేసి ఉండి శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం మీకు ఎన్ని మార్లు నోటీసులు పంపించినను మీకు చేరనందున మీ హాజరు నిమిత్తం పై నెంబరు దావా తేది:15-06-2023కి వాయిదా వేసి ఉన్నారు. కావున సదరు తేదీన ఉదయం గం.10:30 ని. మీరు స్వయంగా గాని, మీ లాయర్ ద్వారా కానీ శ్రీ కోర్టు వారి ముందు హాజరై పై నెంబర్ దావాలో మీ అభ్యంతరములను తెలుపుకొనవలెను. లేని యెడల పై నంబరు దావాను శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
పొదిలి
వాయిదా తేదీ: 15-06-2023 ఇట్లు
ఉడుముల లక్ష్మిరెడ్డి, బి.ఏ,బి.ఎల్,
వాది తరుపు అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ :9440202059

CHANGE OF D.O.B

I, **HARIPURAM DANDASI** is father of No: **14445476H**, Rank: **L/HAV (DMT)**, Name: **DHARAMARAO HARIPURAM** presently residing at Main Street, Chintala Poluru Village, Marripadu Post, Meliaputti Mandal, Srikakulam District, Andhra Pradesh, Pin: 532215. as per my Aadhar & Pan, **I have changed my Date of Birth from 01-01-1952 to 01-01-1947** as per affidavit dated 03-06-2023 before public Notary, Srungavarapukota.

దావా సమను
మహారాజశ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఒ.ఎస్.నెం. 343/2021

మారెళ్ళ నరసింహారావు ....వాది
వర్సెస్
కొట్టె రహమ్‌తుల్లా @ రాంతుల్లా ...ప్రతివాది
టు,
కొట్టె రహమ్‌తుల్లా తండ్రి పెద్ద రంగనాయకులు
ఆర్/ఒ. బేస్తవారిపేట గ్రామం & మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబరు గల దావాను మీ పై దాఖలు చేసి మీకు ఎన్నిసార్లు దావా సమన్సు పంపినను చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా తే. 14-06-2023 దిన ఉదయం గం॥ 10-30 ని॥లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గాని వకీలు ద్వారాగాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేని యెడల పరోక్షము నందు దావాను విచారించి తీర్మానించబడును.

(కోర్టువారి అనుమతితో)
వాయిదా తేది : 14-06-2023 ఇట్లు
మానికొండ ఆదినారాయణ
న్యాయవాది
దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్ : 72879 70563

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఏ.నెం:365/21
ఓ.ఎస్.నెం:134/21

పువ్వాడి వెంకటేశ్వర్లు వగైరా ...వాది
వర్సెస్
పువ్వాడి తిరుపతయ్య వగైరా ... ప్రతివాదులు.
To,
D1 మరియు R1. పువ్వాడ తిరుపతయ్య తండ్రి నాగయ్య
D5మరియు R5 నలమోలు తిరుపతమ్మ భర్త రత్తయ్య, తండ్రి లేటు పువ్వాడి నారాయణ,
D6 మరియు R6 కరణం సరోజినీ భర్త చెన్నయ్య, తండ్రి లేటు పువ్వాడి నారాయణ,
D7 మరియు R7 పచ్చవ సుభాషిని భర్త మాల్యాద్రి, తండ్రి లేట్ పువ్వాడి నారాయణ,
D10 మరియు R10 పావులూరి పార్వతి భర్త మోహన్ రావు తండ్రి లేట్ ఆదిశేషు,
D11 మరియు R11 గుడే పద్మ భర్త వెంకటేశ్వర్లు తండ్రి లేట్ ఆదిశేషు
పై అందరిదీ గార్ల పేట గ్రామం, మర్రిపూడి మండలం, ప్రకాశం జిల్లా.

నోటీసు

వాది దావా షెడ్యూలు భూముల గురించి పర్మినెంట్ ఇంజక్షన్ నిమిత్తం దావా నెం: ఓ. ఎస్:134/2021 పై వారి కోర్టులో దావా చేసి టెంపరరీ ఇంజక్షన్ నిమిత్తం ఐ. ఏ. నెం :365/2021 నెంబర్ న పిటిషన్ దాఖలు చేయగా రెండు వ్యాజ్యములలో మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు మీకు ఎన్ని మార్లు నోటీసులు పంపించినను మీకు చేరనందున మీ హాజరు నిమిత్తంపై రెండు వ్యాజ్యములలో తేది:14-08-2023కి వాయిదా వేసి ఉన్నారు. కావున సదరు తేదీన ఉదయం గం.10:30 ని. మీరు స్వయంగా గాని మీ లాయర్ ద్వారా కానీ శ్రీ కోర్టు వారి ముందు హాజరై పై నెంబర్ రెండు వ్యాజ్యములలో మీఅభ్యంతరములు తెలుపుకొనవలెను. లేని యెడల పై నంబరు రెండు వ్యాజ్యములను శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
పొదిలి
వాయిదా తేదీ: 14-08-2023 ఇట్లు
ఉడుముల లక్ష్మిరెడ్డి, బి.ఏ,బి.ఎల్
వాది తరుపు అడ్వకేట్
పొదిలి,ప్రకాశం జిల్లా.
సెల్ :9440202059.

97 పొగాకు బేళ్లు తిరస్కరణ

కొండపి : కొండపి పొగాకు వేలం కేంద్రానికి మండల పరిధిలోని వివిధ గ్రామాల రైతులు 860 పొగాకు బేళ్లను మంగళవారం అమ్మకానికి తెచ్చారు. అందులో 763 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 97 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.213, అత్యల్ప ధర కిలో రూ.150, సరాసరి ధర కిలో రూ.205.88 పైసలు పలికింది.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఏ.నెం:599/2019
ఓ.ఎస్.నెం:272/2019

గుట్లపల్లి ఆదిశేషయ్య ...వాది
వర్సెస్
కొణిదెల వెంకయ్య వగైరా ... ప్రతివాది.
To,
D2 మరియు R2 కొణిదెల శ్రీనివాసరావు,
తండ్రి కొండయ్య, అయ్యపు రాజుపాలెం గ్రామం,
మర్రిపూడి మండలం, ప్రకాశం జిల్లా.

నోటీసు

వాది దావా షెడ్యూలు భూముల గురించి పర్మినెంట్ ఇంజక్షన్ నిమిత్తం దావా నెం:272/2019 పై వారి కోర్టులో దావా చేసి టెంపరరీ ఇంజక్షన్ నిమిత్తం ఐ. ఏ. నెం:599/2019 నెంబర్ న పిటిషన్ దాఖలు చేయగా రెండు వ్యాజ్యములలో మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు మీకు ఎన్ని మార్లు నోటీసులు పంపించినను మీకు చేరనందున మీ హాజరు నిమిత్తం పై రెండు వ్యాజ్యములలో తేది:20-06-2023కి వాయిదా వేసి ఉన్నారు. కావున సదరు తేదీన ఉదయం గం.10:30 ని. మీరు స్వయంగా గాని మీ లాయర్ ద్వారా కానీ శ్రీ కోర్టు వారి ముందు హాజరై పై నెంబరు రెండు వ్యాజ్యములలో మీ అభ్యంతరములు తెలుపుకొన వలెను. లేని యెడల పై నంబరు రెండు వ్యాజ్యములను శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
పొదిలి
వాయిదా తేదీ: 20-06-2023 ఇట్లు
ఉడుముల లక్ష్మిరెడ్డి, బి.ఏ,బి.ఎల్,
వాది తరుపు అడ్వకేట్
పొదిలి ప్రకాశం జిల్లా.
సెల్ :9440202059

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
IA 112/2019
in
O.S.NO 45/2019

గాలెబోయిన రాజమ్మ .. పిటిషనర్ / వాది
వర్సెస్
కట్టా రాములు మరియొకరు
.. రెస్పాండెంట్లు / ప్రతివాదులు
To
1వ రెస్పాండెంట్
కట్టా రాములు తండ్రి చిన్న వెంకటయ్య
వయస్సు 50 సంవత్సరాలు, హిందూ, వ్యవసాయం,
నివాసం పాలకవీడు గ్రామం, రాచర్ల మండలం,
ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.
2వ రెస్పాండెంట్
కట్టా వెంకటేశ్వర్లు తండ్రి రాములు
వయస్సు 30 సంవత్సరాలు, హిందూ, వ్యవసాయం,
నివాసం పాలకవీడు గ్రామం రాచర్ల మండలం,
ప్రకాశం జిల్లా,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.

పై నెంబరు దావాలో పిటిషనర్ / వాది మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు పిటిషన్ దాఖలు చేసినందున, సదరు దావాలో నీవు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 14-06-2023న వాయిదా వుండినది. కావున నీవు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు నీవు స్వయంగా కానీ, లేదా నీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో నీ పరోక్షమందు సదరు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
గిద్దలూరు
తేదీ 06-06-2023 ఇట్లు
శ్రీ తురగా ఈశ్వర అంజనీకుమార్,
శ్రీ బి.డి గిరి,
పిటిషనర్ / వాది పరం అడ్వకేట్స్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా,
ఆంధ్రప్రదేశ్

పాల వాహనాన్ని ఢీకొన్న లారీ

- ఒకరు మృతి
- మరొకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-త్రిపురాంతకం

పాల వాహనాన్ని లారీ ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన త్రిపురాంతకం మండలంలోని దూపాడు గ్రామ సమీపాన జాతీయ రహదారిపై మంగళవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. సత్తెనపల్లిలోని సంగం పాల డైరీకి చెందిన పాల లారీ దోర్నాలలో పాల ప్యాకెట్లు దించి తిరిగి సత్తెనపల్లి వెళుతుండగా దుపాడు గ్రామం దగ్గర ముందుగా వెళ్తున్న లారీని అదుపుతప్పి వెనకవైపు ఢీకొట్టడంతో క్లీనర్ ఆంజనేయులు(23) అక్కడికక్కడే మృతి చెందాడు. డ్రైవర్ నరేంద్ర తీవ్ర గాయాలపాలవటంతో స్థానికుల సమాచారంతో 108 వాహనం ద్వారా త్రిపురాంతకం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతి చెందిన ఆంజనేయులు పల్నాడు జిల్లా ముప్పాళ్ల మండలం మాదవ గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఎస్ఐ వెంకట సైదులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ప్రమాదంలో మృతి చెందిన క్లీనర్ ఆంజనేయులు



ముందు భాగం నుజ్జునుజ్జయిన పాల వాహనం

కొండపి నియోజకవర్గంలో వైసిపి వ్యూహమేంటి?

(మొదటిపేజీ తరువాయి)

ఆందోళనకు పిలుపు ఇచ్చిన తీరే అభ్యంతరకరంగా ఉంది. నిజానికి వరికూటి ఆరోపిస్తున్నట్లుగానే కేంద్రం మంజూరు చేసిన మరుగుదొడ్లలో అవినీతి జరిగితే నిరూపించాలి. నాలుగేళ్ల అధికారంలో ఉన్న వైసిపి ఏం చేస్తోంది? అధికారులను విచారణకు నియమించి నిరూపించాలి కదా? అనే చర్చ కూడా సాగుతోంది. పైగా తాను అవినీతికి పాల్పడినట్లుగా నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఎమ్మెల్యే స్వామి కూడా బహిరంగంగానే సవాలు విసిరారు. ఇప్పటికే పలు సార్లు స్వామి ఇదే ప్రకటన చేశారు. స్వామి డిమాండ్‌పై వైసిపి ఇన్‌చార్జి మౌనం ఎందుకు దాల్చారు? అవినీతిని నిరూపించే పని ఎందుకు చేయలేదన్నదీ ఆలోచించాలి. కేవలం ఆరోపణలు, ప్రకటనలతోనే కాలం గడపటమే వ్యూహమా? అనే చర్చ కూడా సాగుతోంది. నిర్దిష్టత లేని అంశాలను ఎజెండాగా తీసుకొని చేపట్టిన ఆందోళన ఉద్రిక్తతలకు దారితీసింది. చెంబులతో వైసిపి కార్యకర్తలు, నేతలు నాయుడుపాలెంలోని ఎమ్మెల్యే స్వామి ఇంటిని ముట్టడించడానికి బయలుదేరారు. ఈ తరహా ఆందోళనకు అనుమతి ఇస్తే పరిస్థితులు ఎలా ఉంటాయో తెలిసి కూడా పోలీసులు ఉదాసీనంగా ఉన్నారు. దీన్ని ఎదుర్కొనేందుకు తెలుగుదేశం నేతలు కూడా ఎమ్మెల్యే స్వామికి అండగా కదిలి రోడ్డుపైకి వచ్చారు. దీంతో టంగుటూరు మండలం రణరంగంగా మారింది. ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. ఈ పరిణామాలు నియోజకవర్గంలో, గ్రామాల్లోనూ గొడవలకు ఆజ్యం పోస్తున్నాయి. కొండపిలో ఆటుపోట్లు ఎదుర్కొంటోన్న వైసిపి నాయకత్వం ప్రస్తుతం ఇలాంటి పరిణామాలతో వాటిని దారి మళ్లించేందుకే వ్యూహంలో ఉందని చెబుతున్నారు. పార్టీలో వర్గాల పోరు నుంచి తప్పించుకునేందుకు ఇన్‌ఛార్జి ఇలాంటి కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నాడని ఎమ్మెల్యే స్వామి ఆరోపిస్తున్నారు. ఒకసారి తన ఇంటిపై దాడి పిలుపుతో తన ఇన్‌ఛార్జి పదవిని కాపాడుకున్నాడని, మళ్లీ ఏదో గొడవ చేసి టిక్కెట్టు తెచ్చుకునే వ్యూహంలో వరికూటి ఉన్నారని స్వామి ఆరోపిస్తున్నారు. ఇలాంటి దాడులను తిప్పికొడతామని తెలుగుదేశం నేతలు హెచ్చరించారు. పార్టీ ఎమ్మెల్యేలూ స్పందించారు. ఇదే సమయంలో టంగుటూరు మండలం, రావివారిపాలెంలో అంగన్‌వాడీ కార్యకర్తను ట్రాక్టర్‌తో తొక్కించి చంపారు. ఇది కూడా మరింత ఆజ్యం పోసింది. ఆ కుటుంబాల మధ్య చాలాకాలంగా గొడవలున్నా ఇప్పుడు రాజకీయ రంగు పులుముకున్నాయి. నేతల వ్యవహారశైలిని బట్టే గ్రామాల్లో వారి వర్గాలకు నేతృత్వం వహించే నేతలూ రెచ్చిపోతారు. ఇప్పుడూ ఇదే జరిగింది. ఏం చేసినా అడిగే వాడెవరనే ధోరణి పెరిగింది. ఒక మహిళను ట్రాక్టర్‌తో తొక్కించి చంపారంటే ఎంత దారుణమనే దానికన్నా అలా నేరం చేయడానికి రాజకీయంగా అండదండలు.. నేరం చేసినా తప్పించుకోవచ్చనే ధైర్యం గురించి ఇక్కడ ఆలోచించాల్సిన అంశం. ఇక్కడ నేరం ఎవరి ప్రోత్సాహంతో చేశారనే కోణం కీలకం. ఇలాంటి సంఘటనలకు కారకులు ఎవరు? అనే దానిపై పోలీసు ఉన్నతాధికారులు దృష్టి సారించాలి. ఇప్పుడు శాంతిభద్రతలకు సవాలుగా మారుతున్న సంఘటనలపై రాజకీయాలకు అతీతంగా కఠినంగా వ్యవహరించకపోతే ప్రజలకు నష్టం జరుగుతుంది.

ఐక్య పోరాటాలతోనే సమస్యల పరిష్కారం: సిఐటియు

ప్రజాశక్తి-చీరాల

కార్మికుల సమస్యల పరిష్కారం ఐక్య పోరాటాలతోనే సాధ్యమని అధిక కార్మికులందరూ సంఘటితంగా పోరాటాలకు కృషి చేయాలని సిఐటియు నాయకులు ఎన్ బాబురావు అన్నారు. స్థానిక కొత్తపేట పంచాయతీ కార్యాలయంలో నూతన కమిటీ ఎన్నిక మంగళవారం జరిగింది. ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ కొత్తపేట గ్రామ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా కాటి దానమ్మ, అంబటి చందు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కొత్తపేట పంచాయతీ ఆఫీస్ వద్ద కార్మికుల జనరల్ బాడీ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా కార్మికులు ఎదుర్కొనే అనేక రకాల సమస్యలపై పలు తీర్మానాలు ఆమోదించి రానున్న కాలంలో సమస్యలపై పోరాటానికి సిద్ధపడనున్నట్లు తెలియజేశారు. అనంతరం స్థానికంగా కార్మికులు ఎదుర్కొనే సమస్యలను పంచాయతీ కార్యదర్శి బడుగు రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎన్ బాబురావు, మరియు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



నూతన కమిటీతో సిఐటియు నాయకులు ఎన్ బాబురావు

రైలు ప్రమాద మృతులకు కొవ్వొత్తులతో నివాళి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒడిశా రాజధాని భువనేశ్వర్ సమీపంలోని బహనాగ వద్ద జరిగిన కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ రైలు దుర్ఘటనలో వందలాది మంది మత్యువాత పడటం పట్ల నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘండ (నరసం) రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలో మహిళాభ్యుదయ సమితి కార్యాలయంలో ఆమె అధ్యక్షతన జరిగిన సంతాపసభలో పలువురు కవులు, రచయితలు మాట్లాడారు. అనంతరం మతుల ఆత్మశాంతికై కొవ్వొత్తులను వెలిగించి వారికి నివాళులు అర్పించారు కార్యక్రమంలో నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం (నరసం)రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి, కళామిత్రమండలి అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు, కృష్ణదేవరాయ సాహితీ సమాఖ్య అధ్యక్షుడు కుర్రా ప్రసాద్ బాబు, మిడసల మల్లికార్జున రావు, యు.వి.రత్నం, ఓరుగంటి ప్రసాద్, ధర్నాశి చిరంజీవి, నాళం నరసమ్మ, మారేపల్లి సూర్య కుమారి, బీరం అరుణ, కె శాంతిలత, సిహెచ్ కనకదుర్గ, గుంటుపల్లి శ్రీదేవి పాల్గొన్నారు.



పెను విషాదంపై నరసం నివాళి

లీగల్ హెయిర్ ఆధీనంలోనే పీర్ల చావిడులు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

భట్టిప్రోలులోని అద్దేపల్లిలో గల రెండు పీర్ల చావిడులు ఏ విధంగానూ అన్యాక్రాంతం కాలేదని, లీగల్ హెయిర్ అధీనంలోనే ఉన్నాయని నిర్వాహకులు సయ్యద్ సలీమ్, ఇస్మాయిల్ బేగ్, కరిముల్లా బేగ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీర్ల చావిడులు నిబంధనల ప్రకారం వక్ఫ్ బోర్డ్‌కు ఫండ్ కడుతూ కొన్ని దశాబ్దాలుగా మొహరం పండుగను జరుపుకుంటున్నా మని తెలిపారు. పీర్ల చావిడి ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నట్లు కొందరు అధికార పార్టీ నాయకులు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. ఎన్నో ఏళ్లుగా వక్ఫ్ బోర్డుకు ఫండ్ చెల్లిస్తూ దానికి సంబంధించిన భూములకు కౌలు చెల్లిస్తున్నామని అన్నారు. అధికార పార్టీ నాయకులు ఆధిపత్య పోరుతో తమ నుంచి పీర్ల చావిడిని హస్తగతం చేసుకోవటానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జున దృష్టికి కూడా తీసుకువెళ్లినట్లు తెలిపారు. పీర్ల చావిడిని ఎత్తివేసేందుకు జరుగుతున్న కుట్రను గమనించి ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముసాహసన్ తదితరులు ఉన్నారు.

లక్ష్యం అధిగమించిన సిబ్బందికి ఎమ్మెల్యే అభినందనలు

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఈ ఏడాది లక్ష్యాన్ని మించి ఆదాయం వసూలు చేసిన సిబ్బంది అభినందనీయులని మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మార్కాపురంలోని తన స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ గత ఏడాదికి మించి ఈ సంవత్సరం ఆదాయం వసూలు చేయడం శుభపరిణామమని అన్నారు. ప్రతి ఒక్కరూ మంచి పనితీరు కనబరిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సభ్యులకు ప్రశంసా పత్రాలను నాగార్జునరెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

వడదెబ్బకు ఉపాధి కూలీ మృతి

ప్రజాశక్తి-కొండపి

వడదెబ్బకు ఉపాధి హామీ కూలీ మృతిచెందిన సంఘటన కొండపి మండలంలోని అనకర్లపూడి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. ఏపివో మహాలక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం.. అనకర్లపూడి గ్రామానికి చెందిన పెద్దినేని వెంకటేశ్వర్లు(75) (జాబ్ కార్డు నెం.215) రోజూలాగానే మంగళవారం కూడా ఉపాధి పనులకు వెళ్లాడు. పనులు చేస్తుండగా ఎండ తీవ్రత పెరగడంతో కళ్లు తిరిగి అక్కడే కుప్పకూలాడు. తోటి కూలీలు వెంటనే అతని ముఖంపై నీరు చల్లి.. ఇంటికి తీసుకొస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు.



కానిస్టేబుల్ వెంకటేశ్వర్లుకు నివాళి అర్పిస్తున్న మారం వెంకారెడ్డి

కానిస్టేబుల్ వెంకటేశ్వర్లుకు అంత్యక్రియలు

ప్రజాశక్తి-చీమకుర్తి

రివాల్వర్‌తో కాల్చుకొని చనిపోయిన ఎస్పీఎఫ్ కానిస్టేబుల్ మర్రిపూడి వెంకటేశ్వర్లు అంత్యక్రియలు మంగళవారం జరిగాయి. స్థానిక రామ్‌నగర్ నాలుగో లైనుకు చెందిన వెంకటేశ్వర్లు రివాల్వర్‌తో కాల్చుకొని మృతి చెందిన సంగతి తెలిసిందే. ఆయన భౌతికకాయాన్ని మంగళవారం అతని నివాసానికి తీసుకొచ్చారు. పలువురు వెంకటేశ్వర్లు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. మద్దిపాడు ఏఎంసి మాజీ ఛైర్మన్ మారం వెంకారెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించి, వెంకటేశ్వర్లు తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మారం వెంకటేశ్వరరెడ్డి, కోటా రాములు, ఆర్డీఎఫ్ శంకర్, మర్రిపూడి రమణయ్య, ఏ ప్రశాంత్, సురేష్‌రెడ్డి, మధు, వెంకటరావు పాల్గొన్నారు.

టిప్పర్లు స్వాధీనం

ప్రజాశక్తి-టంగుటూరు

గ్రావెల్ అక్రమంగా తరలిస్తున్న మూడు టిప్పర్లను రెవెన్యూ అధికారులు మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. అందిన వివరాల ప్రకారం... మర్లపాడు ప్రాంతంలో అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్నట్లు విఆర్ఒ కుముద్ బెన్ జోషికి సమాచారం అందింది. దీంతో మర్లపాడు కొండ ప్రాంతానికి తనిఖీ నిమిత్తం వెళ్ళగా 4 టిప్పర్లు, జెసిబితో గ్రామానికి చెందిన బుర్రా రవి అక్రమంగా గ్రావెల్‌ను తరలిస్తున్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో అక్రమదారులు గ్రావెల్ లోడ్‌తో ఉన్న ఓ టిప్పర్‌తో పరారయ్యారు. గ్రావెల్ లోడుతో ఉన్న టిప్పర్, గ్రావెల్ లోడుకు సిద్ధంగా ఉన్న మరో 2 టిప్పర్లను రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం తహశీల్దారు కొల్లిబోయిన సంజీవరావు ఆదేశాల మేరకు వాటిని కార్యాలయానికి తరలించారు.

ఫోటో 2 హైదరాబాదులో మాజీ ఎమ్మెల్యే కందులను పరామర్శిస్తున్న టిడిపి శాసనసభ్యులు, మాజీ నాయకులు

'కందుల' తర్వగా కోలుకోవాలి: టిడిపి

ప్రజాశక్తి-పొదిలి

ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి త్వరగా కోలుకోవాలని పలువురు టిడిపి శాసన సభ్యులు, నాయకులు ఆకాంక్షించారు. మంగళశారం హైదరాబాదులో కందుల నారాయణరెడ్డిని కలిసిన బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు, అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్, ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు, బనగానపల్లె మాజీ శాసనసభ్యులు బీసీ జనార్దన్ రెడ్డి, గిద్దలూరు మాజీ శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి, సంతనూతలపాడు మాజీ శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య తదితరులు కందులను కలిసి యోగక్షేమాలు విచారించారు. ఈ సందర్భంగా వారు కందుల త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు.

కేరళ తరహాలో రూ.600 కూలి ఇవ్వాలి

ప్రజాశక్తి-బాపట్ల రూరల్



కూలీలతో మాట్లాడుతున్న ప్రజా సంఘాల నాయకులు

ఉపాధి హామీ కూలీలకు కేరళ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కూలి డబ్బులు రూ.600 మన రాష్ట్రంలో కూడా రూ.600 కూలి ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి టి కృష్ణమోహన్ డిమాండ్ చేశారు. మంగళ వారం బాపట్ల మండలంలోని నర్సాయపాలెం, కంకటపాలెం, మురుకుంట పాడు గ్రామాల్లోని పని ప్రదేశాల్లో వ్యవసాయ కూలీల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలను ఆన్‌లైన్ ఫొటో తీసే విధానాన్ని వెంటనే ఎత్తి వేయాలన్నారు. ప్రతివారం పని చేసిన దానికి ఎంత కూలి పడుతున్నది రోజుకి పేస్లిప్‌లు ఇవ్వాలన్నారు. 200 రోజుల పని దినాలు కల్పించాలన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని పరిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేట్లు, కూలీలు పాల్గొన్నారు.



అన్నదానం సందర్భంగా వృద్ధులతో నిర్వాహకులు

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి-అద్దంకి

రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి వారి ఆధ్వర్యంలో మంగళవారం సింగరకొండలోని శ్రీ కష్టజీవుల జాతీయ సేవా సంఘం, శ్రీరామ వృద్ధుల ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రామకూరు గ్రామానికి రాయిని రాంబాబు, మాధవీలత దంపతుల కుమారుడు రేయన్స్ పుట్టినరోజు సందర్భంగా, వారి సౌజన్యంతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ ప్రెసిడెంట్ సందిరెడ్డి శ్రీనివాసరావు, రోటరీ సభ్యులు బిఎస్ పూర్ణచంద్రారావు, చప్పిడి వీరయ్య, రియల్టర్ బి వెంకటరావు, కార్యక్రమ దాతల తల్లిదండ్రులు నార్నె చిన ఆంజనేయులు, అంజమ్మ, కష్టజీవుల ఆశ్రమ నిర్వాహకులు రమేష్, శ్రీరామ వృద్ధుల ఆశ్రమ నిర్వాహకులు హనుమంతరావు, కొండపల్లి నాగేశ్వరరావు, ఆశ్రమంలోని వృద్ధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిపి లలితకుమారి

సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చూడాలి

ప్రజాశక్తి-భట్టిప్రోలు

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేవిధంగా చూడాలని ఎంపిపి డివి లలితకుమారి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల సమాఖ్య కార్యనిర్వాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మండల సమాఖ్య అధ్యక్షురాలు కర్రా స్వరాజ్యం అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిపి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు అమలు చేస్తున్న జగనన్న తోడు, బడుగు వికాసం, ఆసరా, చేయూత, హౌసింగ్ రుణాలు వంటి పథకాలు ప్రతి ఒక్కరికీ అందేలా డ్వాక్రా మహిళలు కృషి చేయాలని అన్నారు. ఏరియా కో ఆర్డినేటర్ ఎ రమాదేవి మాట్లాడుతూ తీసుకున్న అన్ని రకాల రుణాలు రికవరీ అయ్యే విధంగా చూడాలన్నారు. మండలంలో ఉన్న 40 మంది యానిమేటర్లు క్రమం తప్పకుండా గ్రామ సంఘాల సమావేశాలు నిర్వహించి అవసరమైన సలహాలు, సూచనలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం శ్రీమన్నారాయణ, స్త్రీ నిధి మేనేజర్ అశోక్, సిసిలు హనోక్, రజని, సాంబయ్య, ఎకౌంటెంట్ శిరీష తదితరులు ఉన్నారు.

పంట కాల్వల బలోపేతానికి

ప్రతిపాదనలు సిద్ధం చేయాలి: కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా



జలవనరులు, పంటకాల్వల నిర్వహణపై కలెక్టరేట్లో జరిగిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

జలవనరులు, పంటకాల్వలు బలోపేతానికి సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా చెప్పారు. జలవనరులు, పంటకాల్వల నిర్వహణపై మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని స్పందన సమావేశ మందిరంలో ఆయన సమీక్ష నిర్వహించారు. జలవనరులు సంరక్షణ, సమస్యల పరిష్కారానికి స్థిరమైన నిబంధనలతో శాశ్వత ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టరు తెలిపారు. జూన్ 9 లేదా 10వ తేదీల్లో సాగర్ జలాలను ప్రభుత్వం విడుదల చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. సాగర్ జలాలు ప్రవేశించగానే జిల్లాలోని తాగునీటి చెరువులన్నింటినీ పూర్తిగా నింపాలని కలెక్టరు తెలిపారు. సాగర్ కుడికాల్వ కింద 3.79 లక్షల ఎకరాల భూములు సాగవుతున్నాయన్నారు. జిల్లాకు 67 టిఎంసిల నీరు అవసరమని కలెక్టరు చెప్పారు. సాగర్ జలాలు వృథా కాకుండా అధికారులు ప్రణాళికాబద్ధంగా నిల్వ చేయాలన్నారు. కాల్వల మరమ్మతు పనులు టెండరు దశలో వుండగా మరికొన్నింటికి టెండర్లు పిలవకపోవడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. పంటల సాగు ప్రారంభానికి ముందే జలవనరుల శాఖ అధికారులు, మురుగు నీటి కాల్వల నిర్వహణ అధికారులు అప్రమత్తం కావాలని ఆయన పలు సూచనలు చేశారు. ప్రతి ఏటా నవంబరు నాటికే చెరువులు, కాల్వల మరమ్మతుల పనులపై సమగ్ర నివేదిక ప్రభుత్వానికి పంపాలన్నారు. వేసవి రాక ముందే మరమ్మతు పనులు పూర్తిచేసేలా అధికారులు స్పష్టమైన నివేదికలు సిద్ధం చేసుకోవాలని ఆయన ఆదేశించారు. పంటకాల్వల పూడికతీత పనులు, తూటికాడ, గుర్రపుడెక్క తొలగించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

జిల్లాలో 1,171 పనులు

ఉపాధి హామీ చట్టం అనుసంధానంతో 1,171 పనులు బాపట్ల జిల్లాలో చేపడుతున్నామని కలెక్టరు రంజిత్ బాషా చెప్పారు. రూ.61.70 కోట్లతో పనులు చేయడానికి ప్రభుత్వం ఆమోదించిందన్నారు. సామాజిక ప్రయోజనాల కోసం జలవనరుల వినియోగానికి ముందస్తుగా పనులు చేయాలని ఆయన ఆదేశించారు. ప్రతి ఏటా జులై నాటికి మరమ్మతు పనులు పూర్తి చేస్తే రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. వేసవిలో పనులు చేయకపోతే రైతులకు అపార నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. జలవనరుల శాఖ, వ్యవసాయశాఖ, మురుగు కాల్వల నిర్వహణ అధికారులు, ఏపిఎస్ఐడిసి అధికారులతో జిల్లా, డివిజన్, మండల స్థాయిలో కమిటీలను నియమిస్తామని అన్నారు. కమిటీలు క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను గుర్తించి ప్రభుత్వానికి నివేదిక పంపాలన్నారు. జిల్లాలో 93 ఎత్తిపోతల పథకాలు నడుస్తుండగా 1.13 లక్షల ఎకరాల ఆయకట్టు భూములు సాగవుతున్నాయని వివరించారు. దిగువన ఉన్న ఆయకట్టు భూములన్నింటికీ సాగునీరు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ రంగంలో రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కార మార్గం చూపాలని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి అన్నారు. సాగర్ జలాలు జిల్లాలోకి ప్రవేశించిన తరువాత కాల్వల మరమ్మతు పనులు ఎలా చేస్తారని అధికారులను ప్రశ్నించారు. వేసవికి ముందుగానే పనులు చేయాలని ఆయన సూచించారు. మేజర్ కాల్వలకు 14 మరమ్మతు పనులు మంజూరుకాగా నేటికీ పనులు పూర్తి చేయకపోవడం ఏమిటని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాల్వల పూడికతీత పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆయన తెలిపారు. జులై నెలలో వర్షాలు కురిసే అవకాశం ఉందని, వరదలు వస్తే లోతట్టు భూములన్నీ మునిగి పంటలకు తీవ్ర నష్టం సంభవిస్తుందన్నారు. వాటిని ముందుగానే అరికట్టాలని అధికారులు ముందస్తు ప్రణాళికతో పని చేయాలన్నారు. ఆయకట్టు భూములకు శిస్తు వసూలు చేయాలని, అధికారిక ఆయకట్టు, అనధికార ఆయకట్టు భూముల పరిస్థితులను పరిశీలించాలన్నారు. ఉపాధి హామీ చట్టం అనుసంధానంతో కాల్వల మరమ్మతు పనులు సత్వరమే చేపట్టాలని అన్నారు.

పంట కాల్వలలో గుర్రపుడెక్క, తూటికాడ పూర్తిగా తొలగించాలని చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి చెప్పారు. కాల్వల ఎగువ ప్రాంతంలో కొందరు మోటార్లు ఉపయోగించి నీటిని దారిమళ్లిస్తున్నారని తెలిపారు. వాటిని అరికడితే దిగువ ప్రాంతంలోని ఆయకట్టు చివరి భూములన్నింటికీ సాగునీరు అందుతుందన్నారు. సాగుకాల్వల పూడికతీయకపోవడంతో గత ఏడాది చీరాలలో 3 వేల ఎకరాల వరి నారుమళ్లు దెబ్బతిన్నాయన్నారు. దిగుబడి వచ్చే సమయానికి వేల ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లిందన్నారు. అధికారులు ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతోనే ప్రతిఏటా రైతులు పలు విధాలుగా నష్టపోతున్నారని వివరించారు. వారి సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కార మార్గం చూపాలని ఆయన తెలిపారు. అనంతరం పలువురు రైతులు తమ ప్రాంతంలోని సాగునీటి కాల్వల పరిస్థితులను కలెక్టరు దృష్టికి తెచ్చారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టరు సిహెచ్ శ్రీధర్, డిఆర్ఓ కె లక్ష్మీశివజ్యోతి, మాజీ శాసనసభ్యులు బాచిన చెంచు గరటయ్య, వ్యవసాయ, జలవనరులు, మురుగు కాల్వల నిర్వహణ శాఖ, ఏపిఎస్ఐడిసి అధికారులు, రైతులు పాల్గొన్నారు.

టిడిపి నేత భార్య హత్య దారుణం

- నిందితుడైన వైసిపి నాయకుడిని కఠినంగా శిక్షించాలి
- తెలుగు మహిళా అధ్యక్షురాలు రమాదేవి

ప్రజాశక్తి-మార్టూరు రూరల్



మాట్లాడుతున్న రమాదేవి

టిడిపి నేత భార్యను హత్య చేయడం దారుణమని, వైసిపి ప్రభుత్వ అరాచకాలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని తెలుగు మహిళా అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన ఉప్పుటూరి రమాదేవి అన్నారు. మంగళవారం బాపట్ల టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు తొండెపు ఆదినారాయణ తో కలిసి మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళ అని చూడకుండా ట్రాక్టర్‌తో తొక్కించి అంగన్‌వాడీ కార్యకర్తను దారుణంగా హత్య చేసిన వైసిపి నాయకుడిని కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రశాంత వాతావరణానికి పెట్టింది పేరైన టంగుటూరు మండలం రావివారిపాలెంలో టిడిపి నేత డోలా బాలవీరాంజనేయ స్వామి అనుచరుడి భార్యను అత్యంత కిరాతకంగా హత్య చేసి వైసిపి ఫ్యాక్షన్ వాతావరణం సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం దళిత శాసనసభ్యులు డోలా ఇంటిని వైసిపి నేతలు ముట్టడి ప్రయత్నాన్ని ఆమె భర్త సవలం సుధాకర్ అడ్డుకుంటున్న క్రమంలో రావివారి పాలెం ఎస్సీ కాలనీలో అంగన్‌వాడీ కార్యకర్తగా పనిచేస్తున్న హనుమాయమ్మను స్థానిక వైసిపి నాయకుడు కొండలరావు ట్రాక్టర్‌తో ఢీకొట్టి ఆమెపై నుంచి ట్రాక్టర్‌ను నడిపించి అత్యంత కిరాతకంగా హత్య చేయడం అమానుషమన్నారు. వైసిపి నేతల ఆగడాలకు ప్రజలే సరైన గుణపాఠం చెబుతారని రమాదేవి హెచ్చరించారు.

8న రేపల్లె రానున్న

మున్సిపల్ కార్మికుల ప్రచార జాతా

ప్రజాశక్తి-రేపల్లె

మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ మే 31వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న మున్సిపల్ ప్రచారయాత్ర 8వ తేదీ రేపల్లె వస్తున్న సందర్భంగా మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరుతూ గవర్నర్‌కు సమర్పించే వినతిపత్రంపై సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమం లో సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో 120 మున్సిపల్ పట్టణాల్లో, కార్పొరేషన్ నగరాల్లో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ప్రచార జాతాలు జరుగుతున్నాయని అన్నారు. అనంత పురం జిల్లా హిందూపురం నుంచి ఒక ప్రచారజాతా, శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి మరో ప్రచార జాతా రాష్ట్రంలో 40 వేల మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ మున్సిపల్ కార్మికులు, 10 వేల మంది పర్మినెంట్ కార్మికుల వద్దకు, ఇంజనీరింగ్, క్లాప్ డ్రైవర్ల వద్దకు ఈ ప్రచార జాతాల ద్వారా వచ్చి సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దానిలో భాగంగా ఈ నెల 8వ తేదీ ఉదయం 10 గంటలకు రేపల్లె పట్టణానికి వచ్చే మున్సిపల్ ప్రచార జాతా కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. కార్మికులను ఆప్కాస్ బోర్డులో చేర్చడం ద్వారా కార్మికులు పర్మినెంట్ కాకుండా రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు, వెంటనే ప్రతి కార్మికుడిని పర్మినెంట్ చేయాలని అన్నారు. అదేవిధంగా పర్మినెంట్ ఉద్యోగులకు సిపిఎస్ కాకుండా పాత పెన్షన్ అమలు చేయాలని, ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్ వర్కర్లుగా వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రేపల్లె మున్సిపల్ కార్మికులు గవర్నర్‌కు సమర్పించబోయే వినతిపత్రంలో సంతకాలు చేశారు.



కార్మికుల సంతకాల సేకరిస్తున్న సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్

కార్మికులను పర్మినెంట్ చేయాలి

మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

మార్కాపురం మున్సిపాలిటీలో ఇంజినీరింగ్, పారిశుధ్య విభాగాల్లో పని చేస్తున్నా ఒప్పంద కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరుతూ ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి డికెఎం.రఫీ మాట్లాడుతూ మున్సిపల్ రంగంలో సంవత్సరాల తరబడి పనిచేస్తున్న కార్మికులను రెగ్యులర్ చేయకుండా ప్రభుత్వం వారి చేత వెట్టి చాకిరి చేయిస్తున్నట్లు తెలిపారు. రెగ్యులర్ చేస్తామంటూ మాయ మాటలతో కాలక్షేపం చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్ పాదయాత్ర సమయంలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను తాము అధికారంలోకి రాగానే రెగ్యులర్ చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు పూర్తయినట్లు తెలిపారు. తాజాగా ప్రకటించిన రెగ్యులరైజేషన్ జాబితాలో మున్సిపల్ కార్మికులు, ఆప్కాస్ పరిధిలోని కార్మికులను చేర్చక పోవడం ఎంత వరా సమాంజసమని ఆయన అని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పుఇచ్చినట్లు తెలిపారు. అయినప్పటికీ పాలకులు ఆ దిశగా చర్యలు చేపట్టక పోవడం దారుణమన్నారు. ఇంజినీరింగ్ కార్మికులకు హెల్త్ అలవెన్సులు స్కిల్డ్, సెమి స్కిల్ వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. లేకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు కె. సుబ్బ రాయుడు, కార్యదర్శి జి.హరి, ఎస్‌కె. ఇమాంసా, జి పి. తిరుమలయ్య ,పి.సలాం ఖాన్ ,పిజ శ్రీను, రమణ, బ్రహ్మం, కనకయ్య, చెన్నకేశవులు, గురునాథం, నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న నాయకులు, కార్మికులు

ముగ్గురు బాల కార్మికుల గుర్తింపు

డిసిఎల్ శ్రీనివాస కుమార్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలోని పలు ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించి ముగ్గురు బాల కార్మికులను గుర్తించినట్లు కార్మిక శాఖ ఉప కమిషనర్ ఎస్.శ్రీనివాస కుమార్ తెలిపారు. గుర్తించిన బాల కార్మికులను చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి అప్పగించినట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో భాగంగా కార్మిక శాఖ ఉప కమిషనర్ ఎస్. శ్రీనివాస కుమార్ ఆధ్వర్యంలో కరవది, ఒంగోలు దర్శి, మార్కాపురం ప్రాంతాలలో మూడు బందాలు మంగళవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. జిల్లా టాస్క్‌ఫోర్స్ బృంద సభ్యులు, కార్మిక శాఖ అధికారులు దిశా పోలీస్ సిబ్బంది జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది ఎస్‌జిఒ, పార్ట్ ప్రతినిధులు కరవది, ఒంగోలు దర్శి, మార్కాపురం ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించారు. ముగ్గురు బాలలు పనిచేస్తుండగా గుర్తించారు. ఈ సందర్భంగా డిసిఎల్ శ్రీనివాస కుమార్ మాట్లాడుతూ సంబంధిత యజమానులపై చట్ట పరమైన కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీలలో సహాయ కార్మిక కమిషనర్ బి. అనితావాణి, సహాయ కార్మిక అధికారులు ఎం.ఎలిజబెత్, సుబ్బారాయుడు, డిసిపిఒ దినేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పేదల సంక్షేమానికి కృషి : బూచేపల్లి

ప్రజాశక్తి-చీమకుర్తి

పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తెలిపారు. స్థానిక19,20 వార్డులలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకాయమ్మ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే టిజెఆర్. సుధాకర్ బాబు, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జడ్‌పిటి వేమా శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ చల్లా అంకులు,వైసిపి మండల అధ్యక్షుడు పమిడివెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు కె. శేఖరరెడ్డి, కౌన్సిలర్ సుందరరామిరెడ్డి, యల్లయ్య,వెంకటరావు,ఎస్‌కె.బాషా, జి. చంద్ర, నగర పంచాయతీ కమిషనర్ ఎస్‌కె. ఫజులుల్లా పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న బూచేపల్లి

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో

కేసుల దర్యాప్తు వేగవంతం : ఎస్‌పి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని ఎస్‌పి మల్లికగర్గ్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా దోర్నాల పోలీస్ స్టేషన్‌ను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్‌పి పోలీసు స్టేషన్ ఆవరణ, పాత పోలీస్ క్వార్టర్స్,రిసెప్షన్, లాకప్, కంప్యూటర్ గది, రైటర్ రూం, రిసెప్షన్ కౌంటర్, ప్రాపర్టీ రూమును పరిశీలించారు. పెండింగ్ కేసుల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వివిధ రికార్డులు, రిజిస్టర్లను తనిఖీ చేశారు. అనంతరం ఎస్‌పి మాట్లాడుతూ ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలన్నారు. సాంకేతికత సాయంతో మిస్సింగ్ కేసుల్లోని వ్యక్తులను గుర్తించాలన్నారు. చోరీ కేసుల్లో ప్రాపర్టీ రికవరీ శాతం పెంచాలన్నారు. నాటు సారా కాచే పాత నేరస్తులపై నిఘా ఉంచాలని, మహిళల భద్రతకు తొలి ప్రాధాన్యత కల్పించాలన్నారు. పగలు, రాత్రి గస్తీ నిర్వహించాలన్నారు. ప్రతిరోజు వాహనాల తనిఖీలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించాలన్నారు. నాటుసారా, గంజాయి, గుట్కా, అక్రమ మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు. అనంతరం ఎస్‌పి మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో తాళాలు వేసివున్న ఇళ్లు, మిస్సింగ్ పర్సన్స్, కొత్త వ్యక్తుల వివరాలు సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపిఎస్ అంకిత సురాన, మార్కాపురం డిఎస్‌పి వీర రాఘవరెడ్డి, డిఎస్‌బి డిఎస్‌పి బి. మరియదాసు, యర్రగొండపాలెం సిఐ మారుతీ కృష్ణ , దోర్నాల ఎస్ఐ ఎం. శ్రీనివాసరావు, ఐటి కోర్ ఎస్ఐ కె.అజయ్ కుమార్, ఎస్ఐలు రాజేష్, కోటయ్య, శ్రీహరి, ఎస్‌పి సిసి నారాయణ, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పోలీసు సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్‌పి

బిజెపి ఎంపీని అరెస్టు చేయాలని నిరసన

ప్రజాశక్తి-చీమకుర్తి

మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్‌సింగ్‌ను వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పూసపాటి వెంకటరావు మాట్లాడుతూ దేశానికి అంతర్జాతీయ స్థాయిలో పతకాలు తెచ్చి దేశ ప్రతిష్టను కాపాతున్న మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులు పాల్పడడం దుర్మార్గమని తెలిపారు. బ్రిజ్ భూషణ్‌సింగ్‌ను డబ్ల్యుఎఫ్ఐ అధ్యక్ష పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. మహిళా మల్లయోధులు ఢిల్లీలో ఆరు నెలలుగా చేస్తున్న న్యాయ పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు, నాయకులు యోహాన్, కోటేశ్వరరావు, నరసింహారావు, శివ, రైతుసంఘం మండల కార్యదర్శి కె. చిన్నపురెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కంకణాల వెంకటేశ్వర్లు, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి జి. దేవరాజు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న ప్రజాసంఘాల నాయకులు

పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

పజాశక్తి-మార్కాపురం

కలుషితమవుతోన్న వాతావరణంతో మానవాళి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని, పర్యావరణాన్ని పరిరక్షించుకునేందుకు అవసరమైన పద్ధతులను అందరూ పాటించాలని మార్కాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి కోరారు. కొటక్ మహీంద్రా బ్యాంక్ ఆధ్వర్యంలో పర్యావరణాన్ని రక్షించాలి... ప్లాస్టిక్‌ను వాడొద్దంటూ మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్ జూట్‌తో తయారు చేయబడిన బ్యాగులను ప్రదర్శించారు. ప్లాస్టిక్ కవర్లను వినియోగించరాదని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కళ్ళెట్టి నగేష్‌కుమార్, వైసిపి నాయకులు వైపి రంగయ్య, డి.బాబి, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగింపు

ఒంగోలు సబర్బన్ స్థానిక రామ్ నగర్ ఒకటో లైన్ నుంచి 10వ లైన్ వరకూ గ్రీన్ బెల్ట్ ప్రాంతంలోని ఆక్రమణలను నగరపాలక సంస్థ అధికారులు మంగళవారం తొలగించారు. ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని కమిషనర్ ఎం. వెంకటేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సుమారు రూ.1.80 కోట్లతో రోడ్డుకు ఇరువైపులా రోడ్లు, డ్రైనేజీ , ఫుట్ పాత్ నిర్మాణాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఎస్ క్యాప్ నిధులు రూ.65 లక్షలతో గ్రీన్ బెల్టును అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. ఆక్రమణల తొలగింపు పూర్తయిన తర్వాత రోడ్లు, డ్రైనేజీ , ఫుట్ పాత్, గ్రీన్ బెల్ట్ అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని వివరించారు. కమిషనర్ వెంట అసిస్టెంట్ సిటీ ప్లానర్ కె.వెంకటేశ్వర్లు, టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ రఘురాం, సిబ్బంది ఉన్నారు.

రోడ్లపై పశువులను కట్టేస్తే

కఠిన చర్యలు : కమిషనర్

ఒంగోలు సబర్బన్ : రోడ్లపై పశువులను కట్టేసి, రోడ్లను అపరిశుభ్రం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వరరావు హెచ్చరించారు. పారిశుధ్య పనులు పర్యవేక్షణలో భాగంగా గాంధీగాకమ్మపాలెం, కరవది డొంక, గోపాలనగర్, ఇందిరమ్మ కాలనీ, రాజీవ్ గృహకల్ప ప్రాంతాల్లో కమిషనర్ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా పలు కాలనీలలో రోడ్లపై పశువులను కట్టి వేయడాన్ని కమిషనర్ గమనించారు. అనంతరం పశువుల యజమానులతో మాట్లాడారు. రోడ్లపై పశువులను కట్టేసి, రోడ్లను పశువుల వ్యర్థాలతో అపరిశుభ్రం చేస్తే జరిమానా విధిస్తామని తెలిపారు. కాలువల్లో చెత్త వేసినా జరిమాన విధిస్తామని చెప్పారు. ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి మూడు బుట్టల విధానంలో చెత్తను సేకరించాలని , మురుగు కాల్వలనుశుభ్రంగా ఉంచాలని పారిశుధ్య విభాగం సిబ్బందిని ఆదేశించారు. అనంతరం రాజీవ్ గృహకల్ప ఆరో లైన్‌లో నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. కమిషనర్ వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది ఉన్నారు

వాలంటీర్లకు సన్మానం

మార్కాపురం : ప్రభుత్వానికి... ప్రజలకు మధ్య వారధులు వాలంటీర్లేనని, వాలంటీర్ల సేవలు ప్రజలకు ప్రయోజనకరంగా ఉన్నాయనిఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి తెలిపారు. స్థానిక శ్రీపొట్టి శ్రీరాములు మున్సిపల్ కౌన్సిల్ హాలులో మున్సిపాలిటీ పరిధిలోని 16, 17, 18, 9, 20వ సచివాలయాల పరిధిలో పనిచేస్తున్న వాలంటీర్లను ఎమ్మెల్యే మంగళవారం సత్కరించి మెమోంటోలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాల విజయవంతానికి కారణం వాలంటీర్లేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, సిహెచ్.అంజమ్మ శ్రీనివాస్, కౌన్సిలర్ షేక్ చిన్న పెద్దవలి, వైసిపి నాయకులు షేక్ కరీంబాష, రోజ్ లిడియా, ఇన్‌ఛార్జి కమిషనర్ సుభానీ పాల్గొన్నారు.

రైతులు మెళకువలు పాటించాలి

దర్శి : రైతులు విత్తనోత్పత్తిలో మెలుకువలు పాటించాలని ఆచార్య రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజేష్ చౌదరి తెలిపారు. ఖరీఫ్ విత్తన దినోత్సవం సందర్భంగా రైతులకు విత్తనోత్పత్తి పై శాస్త్రవేత్తలు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్‌సి. ఎస్‌టి రైతులకు విత్తనాలు, పరికరాలు పంపిణీ చేశారు. అనంతరం ఆదర్శ రైతులను శాస్త్రవేత్తలు సన్మానించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని విత్తనోత్పత్తిలో మెలుకువలు తెలుసుకుని అధిక దిగుబడులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కెవికె ప్రోగ్రామ్ కోఆర్డినేటరు దుర్గాప్రసాద్, బాపట్ల వ్యవసాయ శాస్త్రవేత్తలు బి. కృష్ణవేణి, సాంబశివరావు, కెవికె శాస్త్రవేత్తఉష, దర్శి ఎఒ బాలకృష్ణనాయక్, అభ్యుదయ రైతు టి. వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-మార్కాపురం

ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు తాను కృషి చేస్తున్నట్లు మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి తెలిపారు. స్థానిక 13వ వార్డులో గత మున్సిపల్ ఎన్నికల సమయంలో అక్కడి ప్రజలు సిమెంట్ రహదారి నిర్మించాలని కోరారు. అందులో భాగంగా అక్కడి ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సిమెంట్ రోడ్డు నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. రూ. 18 లక్షలతో రెండు సిమెంట్ రహదారులను నిర్మించనున్నారు. జనరల్ ఫండ్ నుంచి రూ. 12 లక్షలు, సిఎండిఎఫ్ నిధుల నుంచి రూ. 6 లక్షలు ఖర్చు చేయనున్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, సిహెచ్.అంజమ్మ శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

విజయసాయి రెడ్డిని కలిసిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి-కొండపి

తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో రాజ్యసభ సభ్యులు, వైసిపి అనుబంధ విభాగాల అధ్యక్షుడు విజయసాయిరెడ్డిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సలహాదారులు,య వైసిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర అధ్యక్షుడు జూపూడి ప్రభాకర్ ఆధ్వర్యంలో వైసిపి కొండపి నియోజకర్గ సీనియర్ నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొండపి నియోజకవర్గంలోని సమస్యల గురించి విజయ సాయిరెడ్డికి వివరించారు. విజయసాయి రెడ్డిని కలిసిన వారిలో కొండపి సొసైటీ అధ్యక్షుడు, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి బొక్కిసం ఉపేంద్రచౌదరి, నాయకులు వై.వసంత్, బెజవాడ మురళి తదితరులు ఉన్నారు.

విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి

ప్రజాశక్తి-దర్శి



పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని సిపిఎం దర్శి డివిజన్ కార్యదర్శి తాండవ రంగారావు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సర్దుబాటు పేరుతో విద్యుత్ ఛార్జీలను భారీగా పెంచినట్లు తెలిపారు. దీంతో పేదలపై అధిక భారం పడినట్లు తెలిపారు. మే 2021 నుంచి ఏప్రియల్ 2023 వరకు వాడి ప్రతి యూనిట్‌కు 40 పైసల వంతున పెంచడం వల్ల రూ. 150 నుంచి రూ. 500 బిల్లులు పెరిగినట్లు తెలిపారు. ఈ పాటికే నిత్యవసర సరుకులు, గ్యాస్, పెట్రోలు ధరల విపరీతంగా పెంచడంతో ప్రజలు అల్లాడుతున్నట్లు తెలిపారు. విద్యుత్ ఛార్జీల పెంపుతో ప్రజలకు అధిక భారం పడతనున్నట్లు తెలిపారు. నిత్యావరాలు, పెట్రోల్, డీజిల్ ధరలపెంపుతో అల్లాడుతున్న ప్రజలకు విద్యుత్ ఛార్జీల పెంపు మూలిగే నక్క మీద తాటికాయ పడినట్లుగా ఉందని తాండవ రంగారావు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని ఆయన కోరారు. లేకుంటే ప్రజలతో కలిసి ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.

రోగులకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో పిల్లల వైద్య నిపుణులుగా పని చేస్తున్న డాక్టర్ కెటిఎస్.శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా వైద్యశాలలోని రోగులకు బ్రెడ్లు, పాలు, పండ్లు, మజ్జిగ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏరియా వైద్యశాలకు వచ్చే రోగులంతా పేదలేనన్నారు. వారికి చికిత్స సమయంలో పౌష్టికాహారం అందించేందుకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరారు. పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల వైద్యులు, నర్సింగ్ స్టాఫ్, శానిటరీ వర్కర్స్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ విగ్రహ తొలగింపును నిరసిస్తూ

సిగ్నల్ టవర్ ఎక్కిన ఎంఆర్‌పిఎస్ నాయకుడు

ప్రజాశక్తి-కంభం రూరల్



సిగ్నల్ టవర్ ఎక్కిన ఎంఆర్‌పిఎస్ నాయకుడు జయరాజ్

కంభం పట్టణంలోని కందులాపురం సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం పక్క ఏర్పాటు చేసిన జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ఇటీవల రెవెన్యూ అధికారులు తొలగించారు. విగ్రహాన్ని తొలగించడాన్ని నిరసిస్తూ ఎంఆర్‌పిఎస్ నాయకుడు జయరాజ్ సిగ్నల్ టవర్ ఎక్కి నిరసన తెలిపాడు. ఈ విషయం గురించి తెలుసుకున్న రెవెన్యూ,పోలీసు అధికారులు ఎంఆర్‌పిఎస్ నాయకులతో మాట్లాడారు. విగ్రహ ఏర్పాటుకు ఎంత స్థలం కేటాయించాలో కొలతలు వేసి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దీంతో జయరాజ్ నిరసన విరమించి సిగ్నల్ టవర్ పైనుంచి కిందికి దిగాడు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు పానుగంటి సాలెం రాజ్, పీపుల్స్ యాక్షన్ ఫోరం నాయకులు కొత్తపల్లి విజయ్, బహుజన పరిరక్షణ సమితి నాయకులు దాసరి యోబు, మార్కాపూర్ డివిజన్ నాయకులు వేష పోగు రమేష్, ఎంఆర్‌పిఎస్ నాయకులు భూదాల ఆనంద్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

పందుల సంచారాన్ని అరికట్టాలని ధర్నా

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్



ధర్నా నిర్వహిస్తున్న ఎంపిజె నాయకులు

పందులు స్వైరవిహారంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నట్లు మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ రజాక్ తెలిపారు. పట్టంలో పందుల సంచారాన్ని అరికట్టాలని కోరుతూ ఎంపిజె పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ ఇటీవల పట్టణ వ్యాప్తంగా పందులు విపరీతంగా పెరిగినట్లు తెలిపారు. దీంతో ప్రజలు అనారోగ్య సమస్యలకు గురవుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పందులను పట్టించి జనవాసాలకు దూరంగా తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపిజె జిల్లా అధ్యక్షుడు షేక్ ఖాశిం, పట్టణ అధ్యక్షుడు షేక్ అమీర్, నాయకులు నాగూర్ మీరావలి, షేక్ ఖాశింసా, మెహబూబ్, రసూల్, సుబ్బయ్య, అబ్బాస్, జబ్బార్, అంజలి, సుబ్బమ్మ, రసూల్‌బి, ఖాశింబి పాల్గొన్నారు.

'అరుణోదయ కాలనీ' ఆరోగ్య కేంద్రంలో

మెరుగైన వైద్య సదుపాయాలు

- గర్భిణులకు అన్నిరకాల పరీక్షలు..
- అల్ట్రాస్కాన్, ఇసిజ సౌకర్యం కూడా..
- పేదలకు ఉపయోగకరంగా పీర్లమాన్యం ప్రభుత్వ వైద్యశాల

ప్రజాశక్తి-సంతనూతలపాడు రూరల్



అరుణోదయ కాలనీలోని పట్టణ ఆరోగ్య కేంద్రం

పేర్నమిట్ట పరిధిలోని (ఒంగోలులో 39వ డివిజన్) పీర్లమాన్యం, అరుణోదయ కాలనీలో ఎక్కువ మంది పేదలే నివసిస్తుంటారు. కాయకష్టం చేసుకొని బతికే ఇక్కడి పేదలకు చిన్నపాటి రోగమొచ్చినా ముందు ఆర్ఎంపీలకు వద్దకు వెళ్లి రూ.వందల్లో, అక్కడ తగ్గకపోతే ప్రైవేటు వైద్యశాలలకు వెళ్లి.. రూ.వేలల్లో ఖర్చు పెట్టాల్సి వచ్చేది. రెక్కలుముక్కలు చేసుకొని సంపాదించిందంతా వైద్యపరీక్షలకు, మందులకే ఖర్చయిపోయేది. ప్రస్తుతం అక్కడి పేదలకు వైద్యానికి అధికంగా ఖర్చు పెట్టే బాధలు కాస్త తగ్గాయనే చెప్పొచ్చు. అరుణోదయ కాలనీలో డాక్టర్ వైఎస్ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఎన్నో మెరుగైన వైద్య సదుపాయాలతో ఏర్పాటైన ఈ ఆరోగ్య కేంద్రాన్ని గత నెల మే 15న ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఇక్కడి వసతులను ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ పివిబి.వరుణ్‌తేజ వివరించారు.

63 రకాల రక్తపరీక్షలు

గర్భిణులతో పాటు ఇతర రోగులకు ఇక్కడ 63 రకాల రక్తపరీక్షలు నిర్వహించేలా ల్యాబ్‌ను ఏర్పాటుచేశారు. 172 రకాల మందులు కూడా ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. ఆల్ట్రా స్కాన్ సౌకర్యం కూడా ఇక్కడ ఉంది. హృద్రోగాలను ముందుగా గుర్తించే ఇసిజి మిషన్ కూడా ఇక్కడ అందుబాటులో ఉంది. ఆరు బెడ్లతో జనరల్ వార్డును కూడా ఏర్పాటుచేశారు.

స్పెషలిస్టు వైద్యసేవలు

సాధారణ వ్యాధులు, బీపీ, షుగర్ తదితర పేషెంట్లకు ఇక్కడ వైద్యం, పరీక్షలు, మందులు అందుబాటులో ఉన్నాయి. వీటితో పాటు ప్రతి మంగళవారం గైనకాలజిస్ట్ డాక్టర్ ఇక్కడ అందుబాటులో ఉంటారు. ప్రతి శనివారం దంత వైద్యుడు ఇక్కడ వైద్యసేవలు అందిస్తారు. చిన్న పిల్లలకు వ్యాక్సినేషన్ సౌకర్యం ఇక్కడ అందుబాటులో ఉంది. అరుణోదయకాలనీతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు కూడా ఈ వైద్యశాల ఎంతో ఉపయోగకరంగా ఉంది.

మెరుగైన వైద్యం అందిస్తున్నాం..

డాక్టర్ పివిబి.వరుణ్‌తేజ, మెడికల్ ఆఫీసర్, అరుణోదయ కాలనీ పిహెచ్‌సి



అరుణోదయకాలనీ ఆరోగ్య కేంద్రంలో రోగులకు మెరుగైన వైద్యం అందిస్తున్నాం. నిత్యం బీపీ, షుగర్ పేషెంట్లు ఎక్కువగా వస్తున్నారు. గర్భిణులకు అన్ని రకాల వైద్యపరీక్షలు చేస్తున్నాం. చిన్నపిల్లలకు వ్యాక్సిన్లు కూడా ఇక్కడ వేస్తాం. అల్ట్రాస్కాన్, ఇసిజి సౌకర్యం కూడా ఇక్కడ అందుబాటులో ఉంది. ప్రజలు ఆరోగ్య కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాం.

ఎఒ బాధ్యతల స్వీకరణ

ముండ్లమూరు : ముండ్లమూరు ఎఒగా మహ్మద్ ఫరూక్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన నెల్లూరు జిల్లా లింగసముద్రం మండలం చినపావని వ్యవసాయ క్షేత్రంలో ఎఒగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడ వచ్చారు. గతంలో ఇక్కడ ఇన్‌ఛార్జి ఎఒగా పనిచేస్తున్న మీరమ్మ బదిలీపై అద్దంకి వెళ్లారు. ఈ సందర్భంగా ఎఒ వివిఎలతో సమావేశం నిర్వహించారు. వివిఎలు రైతులకు అందుబాటులో ఉండి వారికి కావాల్సిన విత్తనాలు, పురుగుమందులు సకాలంలో అందేలా చూడాలన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

యర్రగొండపాలెం : వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా స్థానిక శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు ఆటలు, క్విజ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గ్రంథపాలకు రాలు ఝాన్సీ మాట్లాడుతూ వేసవి శిక్షణా శిరంలో భాగంగా విద్యార్థులకు విజ్ఞానం, వినోదాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

గడ్డి విత్తనాలు అందజేత

టంగుటూరు : పాడి రైతులు డాక్టర్ వైఎస్ఆర్ పశు బీమా పథకం పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ కె.బేబి రాణి సూచించారు. మండల పరిధిలోని వల్లూరు రైతు భరోసా కేంద్రంలో పశు విజ్ఞాన బడి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జేడీ మాట్లాడుతూ బీమా ప్రయోజనాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వేసవిలో పశువుల యాజమాన్య పద్ధతులు, పశువులు తిరగ కట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు. జగనన్న పాల వెల్లువ వల్ల రైతులకు కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. అనంతరం రైతులకు సబ్సిడీపై గడ్డి విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూరారెడ్డి పాలెం పశు వైద్యాధికారి డాక్టర్ జి.విజయ మాధవి, సిబ్బంది సురేంద్ర, లక్ష్మీ నారాయణ, రైతులు పాల్గొన్నారు.

విత్తన దుకాణాల్లో తనిఖీ

గిద్దలూరు : గిద్దలూరు పట్టణంలోని విత్తన దుకాణాలను వ్యవసాయ శాఖ అధికారులు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ తనిఖీ చేశారు.తొలుత కన్యకా పరమేశ్వరి సీడ్స్ జనరల్ స్టోర్స్‌లో తనిఖీ నిర్వహించారు. సరైన పత్రాలు లేని రూ. 4, 95,150 విత్తనాల అమ్మకాలను నిలుపుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ బాలాజీ నాయక్, ఎఒ యేరువ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పిఎ శర్మకు పరామర్శ

యర్రగొండపాలెం : రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు వ్యక్తిగత సహాయకుడిగా పని చేస్తున్న ప్రభాకర శర్మ ఇటీవల ప్రమాదానికి గరయ్యాడు. మోకాలికి శస్త్ర చికిత్స చేయించుకొని మార్కాపురంలోని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. అందులో భాగంగా యర్రగొండ పాలెం ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్ మంగళవారం ప్రభాకర శర్మను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని తిరిగి విధుల్లో చేరాలని ఆకాంక్షించారు. ప్రభాకర శర్మను పరామర్శించిన వారిలో వైసిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

పరిమితికి మించి ప్రయాణిస్తే చర్యలు: ఎస్పి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సామర్థ్యానికి మించి ఎక్కువ మందితో ప్రయాణిస్తున్న వాహనాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పి వకుల్ జిందాల్ పోలీసు అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా ఎస్పి క్యాంప్ కార్యాలయ సమావేశ హాలులో జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో స్పందన పిటిషన్లు, గ్రేవ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, చీటింగ్ కేసులు, మిస్సింగ్ కేసులు, సర్కిల్ క్రైమ్ పార్టీల పనితీరు, గంజాయి, నాటుసారా కట్టడికి తీసుకోవలసిన చర్యల గురించి ఎస్పి సమీక్షించారు. జిల్లా ఎస్పి అధికారులతో మాట్లాడుతూ దిశ కాల్స్, 112, 100 ఎమర్జెన్సీ నెంబర్ల నుంచి వచ్చే కాల్స్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వాటి పట్ల నిర్లక్ష్యం వహించకుండా వెనువెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించాలన్నారు. కాల్ వచ్చిన సమయం, సంఘటన స్థలానికి చేరుకున్న సమయాన్ని పరిగణలోకి తీసుకొని నిర్లక్ష్యంగా స్పందించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలోని స్టేషన్‌ల పరిధిలోని పోలీస్ అధికారులు, సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై శాఖాపరమైన చర్యలకు ఉపక్రమించవలసి వస్తుందన్నారు. రౌడీలు, సస్పెక్ట్‌లు, పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు.



నేర సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై ప్రతిరోజు రైడ్‌లు నిర్వహించాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిని పూర్తి స్థాయిలో కట్టడి చేస్తే నేరాలు కూడా తగ్గే అవకాశం ఉంటుందన్నారు. ఇటీవల కాలంలో పరిమితికి మించి ఎక్కువ మందితో వెళుతున్న వాహనాలు ప్రమాదాలకు గురి అవుతున్నాయన్నారు. రోజూ వారి కూలీలు ఎక్కువగా ఆటోలలో, ట్రాక్టర్‌లలో, ఇతర వాహనాలలో సామర్థ్యానికి మించి ఎక్కి ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారన్నారు. ఏదైనా అనుకోని విధంగా ప్రమాదం జరిగితే ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉంటోందన్నారు. కనుక వాటిని కంట్రోల్ చేయడానికి మొదటిగా ట్రాక్టర్, ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహించాలన్నారు. అప్పటికీ వారి ప్రవర్తనలో మార్పు రాకుంటే చలానాలు విధించాలని, అవసరమైతే వాహనాన్ని సీజ్ చేయాలని అన్నారు. గంజాయి అక్రమ రవాణా, క్రయ విక్రయాలపై కఠినంగా వ్యవహరించాలన్నారు. జిల్లాలో నేర ఛేదనలో, లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 9 మంది పోలీస్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పి ప్రత్యేకంగా అభినందించి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ నేర సమీక్షా సమావేశంలో అడిషనల్ ఎస్పి పి మహేష్, డిసిఆర్బి డిఎస్పి జి లక్ష్మయ్య, బాపట్ల, చీరాల, రేపల్లె డిఎస్‌పిలు టి వెంకటేశ్వర్లు, ఎస్ ప్రసాద్‌రావు, టి మురళీకృష్ణ, ఎస్సీ, ఎస్టీ సెల్ డిఎస్పి ఏవి రమణ, డిఎస్‌బి ఇన్‌స్పెక్టర్ ఎ శ్రీనివాస్, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ పి బాలమురళీకృష్ణ, జిల్లాలోని ఇన్‌స్పెక్టర్స్, అన్ని పోలీస్ స్టేషన్‌ల ఎస్‌హెచ్‌ఓలు, డిపిఓ అధికారులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు: ఎంపిడిఒ


ప్రజాశక్తి-పంగులూరు

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్నిటిని, అర్హులందరికీ అందేలా చేయాలని, ఎంపీడీవో రామాంజ నేయులు కోరారు. మంగళవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో వైఎస్సార్ బీమా, పెన్షన్స్, ఇతర సంక్షేమ పథకాలపై వెల్ఫేర్ అసిస్టెంట్స్, పంచాయతీ కార్యదర్శులతో జగనన్న హౌసింగ్ కాలనీల నిర్మాణాలపై ఇంజనీరింగ్ అసిస్టెంట్ల తో, వేరువేరుగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలని, ఎక్కడ ఎలాంటి లోటుపాట్లు లేకుం డా ఉద్యోగులు సమన్వయం చేసుకొని పని చేయాలని అన్నారు. వైఎస్సార్ బీమా పథకం, పెన్షన్లు, వంటి వాటిని సక్రమంగా అమలు చేయాలన్నారు. ఎలాంటి విమర్శలకు తావివ్వ కుండా పని చేయాలన్నారు. మండలంలో జగనన్న కాలనీల నిర్మాణాలపై ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కాలనీల్లో ఇళ్ల స్థలం పొందిన ప్రతి లబ్ధిదారుడు ఇల్లు నిర్మించుకునేటట్టు చూడాలని, వారికి వచ్చే సమస్యలను కూడా తెలుసుకొని, వాటిని పరిష్కరించే విధంగా పనిచేయాలని అన్నారు. ప్రభుత్వ నుంచి ఇళ్ల నిర్మాణం కోసం ఇస్తున్న నిధులను సక్రమంగా వారికి చేర్చాలని, వాటితో పాటు బ్యాంకు రుణం కూడా అందించి ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా జరిగేటట్టు చూడాలని అన్నారు. పై పథకాల అమలుపై ఎంపీడీవో రామాంజనేయులు రివ్యూ నిర్వహించారు.

కేన్సర్‌పై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి-పంగులూరు

క్యాన్సర్‌పై అవగాహన పెంపొందించుకోవాలని, ముందుగా గుర్తిస్తే క్యాన్సర్‌ను నిర్మూలించవచ్చు అని, హెచ్‌సిజి క్యాన్సర్ సెంటర్ మార్కెటింగ్ మేనేజర్ వై వినీల్ కుమార్ అన్నారు. స్థానిక పంగులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద హెచ్‌సిజి క్యాన్సర్ సెంటర్ ఒంగోలు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. పొగాకు, మద్యపానానికి దూరంగా ఉండాలని, చెడు వ్యసనాల వల్ల క్యాన్సర్ బారినపడే అవకాశం వుందని అన్నారు. తమ హెచ్‌సిజి క్యాన్సర్ ఆసుపత్రిలో క్యాన్సర్‌కు సంబంధించిన అన్ని రకాల పరీక్షలతో పాటు, క్యాన్సర్ చికిత్సలను ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న వైద్యులు

అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంగులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ మల్లిఖార్జునరావు, హెల్త్ ఎడ్యుకేటర్ అనురాధ, సచివాలయ ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మరియు హెచ్‌సిజి క్యాన్సర్ సెంటర్ అసిస్టెంట్ మేనేజర్ మెహర్ కుమార్ పాల్గొన్నారు.

దోమల నివారణతో మలేరియాకు చెక్

ప్రజాశక్తి-పంగులూరు: దోమల నివారణ ద్వారా అనేక వ్యాధులను దూరం చేసుకోవచ్చని, బాపట్ల జిల్లా మలేరియా ఆఫీసర్ వై రాజ్‌కుమార్ అన్నారు. మలేరియా నివారణ మాసోత్సవం (జూన్ 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు) సందర్భంగా మంగళవారం పంగులూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన కార్యక్రమం జరిగింది. అనంతరం పంగులూరులో ర్యాలీ నిర్వహించారు. పంగులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ మల్లికార్జునరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివ చెన్నయ్య, పిహెచ్ఎన్ రాణి కుమారి, హెల్త్ ఎడ్యుకేటర్ అనురాధ, సూపర్‌వైజర్లు మదార్‌షా, హరిబాబు, వెంకాయమ్మ, రమాదేవి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశలు పాల్గొన్నారు.

బల్లికురవ రూరల్: మండలంలోని గుంటుపల్లి ప్రాథమిక వైద్యశాల ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మమత మాట్లాడుతూ మలేరియా వ్యాధి ఆడ ఎనాఫిలిస్ దోమ కాటువలన ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుందని చెప్పారు. ఎవరైనా జ్వరంతో బాధపడుతున్నట్లయితే సమీపంలోని ప్రభుత్వ వైద్యశాల లేదా ఆరోగ్య కేంద్రాలను సంప్రదించి తగిన చికిత్సను తీసుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

సొసైటీ గోడౌన్ స్థల ఆక్రమణకు అడ్డే లేదా?

ప్రజాశక్తి-భట్టిప్రోలు

భట్టిప్రోలు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘానికి చెందిన అద్దేపల్లి గోడౌన్ స్థలాన్ని అధికార పార్టీ నాయకులు యథేచ్ఛగా ఆక్రమించుకుంటున్నప్పటికీ దానిని అడ్డుకోవటంలో సొసైటీ అధికారులు, పాలకవర్గ సభ్యులు విఫలమవుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గోడౌన్‌ను ప్రొక్లెయిన్‌తో ధ్వంసం చేసి దానిలో ఉన్న ఇనుప గడ్డర్లు స్వాహా చేశారు. ఆక్రమణకు ప్రయత్నిస్తున్నట్లు ముందుగా వార్తలు రావడంతో స్పందించి 'ఆక్రమణదారులు శిక్షార్హులు' అని ఫ్లెక్సీని కూడా ఏర్పాటు చేశారు. కానీ ఆ ఫ్లెక్సీని కూడా పీకి పారేసి మంగళవారం మరోమారు ప్రొక్లెయిన్‌తో చదును చేసే పనిని ఆక్రమణదారులు చేపట్టారు. కానీ ఆ ప్రాంతానికి సంబంధిత అధికారులు రాకపోవటం పలు అనుమానాలకు తావిస్తోంది. దీనిలో సొసైటీ సిఈఓ పాత్ర కూడా ఉన్నట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా గోడౌన్ తొలగించిననాడే సంబంధిత వ్యక్తులపై కేసు కూడా పెట్టకపోవటం అనుమానాలకు తావిస్తోందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



పిఎసిఎస్ స్థలంలో కనిపించని బోర్డు

క్వారీ నిర్వహణకు 'రెవెన్యూ' బ్రేక్

ప్రజాశక్తి-కొల్లూరు

ప్రభుత్వం అనుమతులు లేకుండా ఇసుక క్వారీ నిర్వాహణకు చేపడుతున్న పనులను రెవెన్యూ యంత్రాంగం నిలువరించింది. కొల్లూరు మండలంలోని జువ్వలపాలెం వద్ద కృష్ణానదిలో గత కొద్ది రోజులుగా ఇసుక తవ్వకాల కోసం యంత్రాల సాయంతో రోడ్డు ఏర్పాటు పనులు చేపట్టారు. అనుమతి లేని ఇసుక క్వారీ పనుల విషయం కొల్లూరు తహశీల్దారు శ్రీనివాసరావుకు తెలియడంతో సోమవారం సాయంత్రం క్వారీ ప్రాంతాన్ని పరిశీలించి పనులు నిలుపుదల చేయాలని ఆదేశించారు.

కూలి డబ్బులివ్వాలని బ్యాంకు మేనేజరుకు వినతి

ప్రజాశక్తి-కర్లపాలెం

కర్లపాలెం ఉపాధి హామీ పథకం కింద మండుటెండలో పనిచేసిన కూలీల డబ్బులు కర్లపాలెం యూనియన్ బ్యాంక్‌లో పడగా ఆ డబ్బులను మేనేజర్ ఇవ్వకపోవడం దారుణమని, వెంటనే ఆ డబ్బులు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి కృష్ణమోహన్ అన్నారు. మంగళవారం కర్లపాలెం యూనియన్ బ్యాంకులో పడిన ఉపాధి కూలి డబ్బులు వెంటనే ఇవ్వాలని కోరుతూ యూనియన్ బ్యాంక్ మేనేజర్ పి భగత్‌కు పేరలపాడు గ్రామస్తులతో కలిసి వినతిపత్రం అందించారు. యూనియన్ బ్యాంకు వాళ్లు వెంటనే మానవతా దక్పథంతో ఇవ్వాలని లేని పక్షంలో ఉపాధి కూలీలతో కలిసి బ్యాంకు వద్ద ఆందోళన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పేరలపాడు గ్రామ ఉపసర్పంచ్ కె నాగరాజు మరియు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.



బ్యాంక్ మేనేజర్‌కు వినతిపత్రం అందిస్తున్న కృష్ణమోహన్

టిడిపికి దగ్గర చేసేందుకే 'జయహో బిసి'

ప్రజాశక్తి-భట్టిప్రోలు

తెలుగుదేశం పార్టీకి వెన్నుదన్నుగా బిసిలను మరింత దగ్గర చేయడానికి 'జయహో బిసి కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు పార్టీ బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి పులిమి డోలా శివకుమార్ అన్నారు. మంగళవారం మంగళగిరిలో టిడిపి కేంద్ర కార్యాలయంలో జయహో బిసిని రాష్ట్ర అధ్యక్షులు కొల్లు రవీంద్ర ప్రారంభించారు. అనంతరం భట్టిప్రోలులో ఏర్పాటు చేసిన సమావేశంలో డోలా మాట్లాడుతూ బిసి గళాన్ని వినిపించేందుకు గాను వినూత్నంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. బిసిలకు ప్రత్యేక చట్టం తీసుకువస్తామని చంద్రబాబు చెప్పటం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వామనపల్లి కోటేశ్వరరావు, యశోద కృష్ణ ఉన్నారు.



వధూవరులను ఆశీర్వదిస్తున్న గాదె మధుసూదన్ రెడ్డి

మధుసూదన్‌రెడ్డి పర్యటన

ప్రజాశక్తి-పిట్టలవానిపాలెం

మాజీ మంత్రి తనయుడు గాదె మధుసూదన్‌రెడ్డి మంగళవారం పిట్టలవానిపాలెం మండలంలో సుడిగాలి పర్యటనలు చేశారు. మండలంలోని పోతురాజుస్వామి తాడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి ఒక వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మండలంలోని ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎవరికి ఏ అవసరం ఉన్నా తాను ఉన్నానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు డేగల రవి, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

బధిరుల ఆశ్రమ పాఠశాలలో అడ్మిషన్లు

ప్రజాశక్తి-అద్దంకి

చైతన్య మహిళా మండలి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గత 23 సంవత్సరాల నుంచి కేంద్ర ప్రభుత్వం వారి సహకారంతో నిర్వహిస్తున్న బాధిరుల ఆశ్రమ పాఠశాలలో 1 నుంచి 10వ తరగతి వరకు ప్రవేశం కోసం దరఖాస్తులు కోరుతున్నట్లు చైతన్య మహిళా మండలి నిర్వాహకురాలు పూనూరి ఆరోగ్యం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదు సంవత్సరాల నుంచి 16 వరకు వయసు కలిగిన, మాటలు రాని వినికిడి లోపం గల వారు, బుద్ధి మాంద్యం గలవారు ప్రవేశానికి అర్హులని తెలిపారు. ప్రవేశం పొందిన వారికి ఉచిత విద్యతో పాటు వృత్తి విద్య కోర్సులలో కంప్యూటర్ల శిక్షణ కూడా ఇస్తున్నట్లు తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో ఒకటి నుంచి ఐదు సంవత్సరాలలోపు వయసు గల బధిర, బుద్ధిమాంద్యం గల చిన్నారులకు శిక్షణ పొందిన సిబ్బందిచే ఇంటి వద్దకు వెళ్లి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు కార్యాలయంలో గాని లేదా 9290083319, 8978923919, 9676699033 నంబర్లను సంప్రదించాలని కోరారు.

సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-చీరాల

ఎన్నో సంవత్సరాలుగా ఒప్పంద ఉద్యోగులుగా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న వారిని శాశ్వత ఉద్యోగులుగా నియమిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ఈపురుపాలెంలో ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తన పాదయాత్రలో హామీనిచ్చిన విధంగా మాటతప్పని, మడమ తిప్పని మన జగనన్న తన హామీని నెరవేర్చారని తెలిపారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా, తమ బ్రతుకులు మారలేదని కానీ జగనన్న ప్రభుత్వంలో మంత్రివర్గ ఉపసంఘం, ఉద్యోగ సంఘాల సమావేశంలో తమను శాశ్వత ఉద్యోగులుగా నియమించాలని నిర్ణయించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. దీనికి జగనన్నకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధుసూదనరావు, సుబ్బారావు, శేషకుమారి, శ్రీనివాస్, శ్రీనివాసరావు, కోటేశ్వరి, ఫార్మశిస్ట్ రజని, సుబ్బారావు, ప్రసాద్, నాయుడు, రమణ తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత

ఎస్పీ మల్లికగర్గ్


మాట్లాడుతున్న ఎస్పీ మల్లికగర్గ్

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణకు తీసుకుంటున్న చర్యలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్పీ మల్లికగర్గ్ అన్నారు. మంగళవారం ఆమె పెద్దదోర్నాల పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా స్టేషన్ పరిసరాలను, విధుల్లో ఉన్న సిబ్బంది పనితీరు, డ్యూటీల కేటాయింపు, రిసెప్షన్ కౌంటర్ నిర్వహణ, ఫిర్యాదుల స్వీకరణ విధానం, స్టేషన్ పరిధిలోని సెక్టర్ల మ్యాప్, తదితర అంశాలను పరిశీలించారు. కార్యక్రమంలో ట్రైనీ ఐఏఎస్ అంకిత సురాన, డిఎస్పి వీరరాఘవురెడ్డి, సిఐ కె.మారుతీకృష్ణ, ఎస్సై శ్రీనివాసరావుతో పాటు పుల్లలచెరువు, పెద్దారవీడు ఎస్సైలు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు

ఆక్రమణకు గురికాకుండా చర్యలు


కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అధి కారులకు స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టరేట్ లోని స్పందన హాలులో భూసేకరణ ప్రక్రియ, రెవెన్యూ అంశాలపై అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండల స్థాయిలో తీసుకున్న చర్యలపై తనకు నివేదికను పంపించాలని దిశా నిర్దేశం చేశారు. "జగనన్నకు చెబుదాం" స్పందన కార్యక్రమంపై ప్రత్యేక దష్టి పెట్టాలన్నారు. అర్జీలు రీఓపెన్ కాకుండా చూడాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి రోజూ జెకెసి సైట్ ఓపెన్ చేసి ఉదయం, సాయంత్రం వచ్చిన అర్జీలను కచ్చితంగా స్వీకరించాలన్నారు. ప్రజలు సంతప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ప్రతి రోజూ కనీసం 30 ఎకరాలు రీ సర్వే చేయాలన్నారు. చుక్కల భూములకు సంబంధించి రైతులకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ ప్రభుత్వం ఇచ్చిన పత్రాల పంపిణీ రెండు రోజులలో పూర్తి చేయాలన్నారు. సమావేశంలో సంయుక్త కలెక్టర్ కె.శ్రీనివాసులు, మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, ట్రైనీ ఐఏఎస్ అధికారి శౌర్య పటేల్, డిఆర్ఓ ఆర్.శ్రీలత, ఆర్డీవోలు విశ్వేశ్వరరావు, అజయ్ కుమార్ పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల సందర్భంగా

వైభవంగా రథోత్సవం


రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

మండలంలోని పాత సింగరాయకొండ శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం ఉదయం కొండపై నరసింహుని కల్యాణం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం రథోత్సవానికి జనం భారీగా తరలిరావడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు. కొండపి సీఐ వై.పాండురంగారావు, సింగరాయకొండ ఎస్ఐ ఫిరోజా ఫాతిమా ఆధ్వర్యంలో స్పెషల్ పార్టీ పోలీసులతో పాటు ఒంగోలు, శింగరాయకొండ సంబంధించిన పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. రథోత్సవ కార్యక్రమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కొండేపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు హాజరయ్యి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉదయం జరిగిన కళ్యాణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యన్నాబత్తిన వెంకటేశ్వరరావు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ యన్నాబత్తిన అరుణమ్మ పాల్గొన్నారు. దేవస్థానం చైర్మన్ పామర్తి మాధవరావు కార్యనిర్వహణ అధికారి పి కష్ణవేణి ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. పాత సింగరాయకొండ గ్రామస్తుల ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు.

రథం కిందపడి ఒకరికి గాయాలు

రథోత్సవం సందర్భంగా ముందస్తుగా అన్ని శాఖల అధికారులు పరిశీలించి రథం గ్రామంలో తిరిగేందుకు అనుమతులు ఇవ్వాలి. అలా జరగకపోవడంతో దేవస్థానం వద్ద నుంచి బయలుదేరిన రథం గ్రామంలోని దక్షిణం వైపుకు వెళ్ళగానే రోడ్డు మార్జిన్‌లో కుంగిపోయింది. అక్కడ బయటకు తీసే క్రమంలో అదే గ్రామానికి చెందిన వడ్రంగి ప్రసాద్ అనే వ్యక్తి కాలు పైకి రథం ఎక్కడంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. ఆయనను ఒంగోలు ఆసుపత్రికి తరలించారు. రథోత్సవం సందర్భంగా ఒంగోలు డి.ఎస్.పి నారాయణస్వామిరెడ్డి, సీఐ దాచేపల్లి రంగనాథ్ ఎస్సై ఫిరోజా ఫాతిమాలు ప్రతిరోజు ఇప్పటివరకు పరిశీలించారు. రథోత్సవం తిరిగే సమయంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా, రథం తిరిగే ప్రాంతంలో ముందస్తుగా అధికారులు పరిశీలించకపోవడం వల్ల రథం రోడ్డులో కుంగిపోయింది. అక్కడ నుంచి బయటికి తీసే సమయంలో గంట పాటు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

హనుమాయమ్మ కుటుంబానికి

రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

డిఆర్ఒకు అంగన్‌వాడీ యూనియన్ వినతి


డిఆర్ఒకు అర్జీ ఇస్తున్న అంగన్‌వాడీ యూనియన్ నాయకులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

విధి నిర్వహణలో హత్యకు గురైన అంగన్వాడీ వర్కర్ సవలం హనుమాయమ్మ కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రకాశంజిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వై.సత్యవతి, పి.కల్పన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రతినిధి వర్గం హత్యకు గురైన సవలం హనుమాయమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఆర్.శ్రీలతకు వినతిపత్రం అందజేశారు. హనుమాయమ్మ కుటుంబాన్ని అందుకోవటానికి తగిన చర్యలు తీసుకోకుంటే అన్ని సంఘాలను కలుపుకొని ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. ప్రతినిధి బందంలో యూనియన్ ప్రతినిధులు ఎం.ధనలక్ష్మి, పి.ప్రశాంతి, కె.సలోమికుమారి, అఖిల బారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కార్యదర్శి కె.రమాదేవి, సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి యం.రమేష్, సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి టి.మహేష్, జిల్లా నాయకులు శ్రీరామ శ్రీనివాసరావు ఉన్నారు.

టంగుటూరు: విధి నిర్వహణలో దారుణహత్యకు గురైన అంగన్వాడీ కార్యకర్త సవలం హనుమాయమ్మ కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వై సత్యవతి డిమాండ్ చేశారు. హనుమాయమ్మ హత్యకు నిరసనగా టంగుటూరు సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు మంగళవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక పురం సెంటర్ లోని అంగన్వాడీ కేంద్రం నుండి బస్ స్టాప్ సెంటర్ వరకు 42 డిగ్రీల తీవ్ర ఉష్ణోగ్రతలోనే కార్యకర్తలు కదం తొక్కారు. అనంతరం హనుమాయమ్మ కుటుంబానికి న్యాయం చేకూరేలా చర్యలు తీసుకోవాలని మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయం సీనియర్ సహాయకులు సిహెచ్ లక్ష్మీనారాయణకు నాయకులు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టంగుటూరి రాము, సిపిఎం మండల కన్వీనర్ వేసుపోగు మోజెస్, సిపిఎం నాయకులు కొల్లాబత్తిన శ్రీను, అంగన్వాడీ కార్యకర్తలు పమిడి శ్రీదేవి, చల్లాపల్లి చిరంజీవి, ఉన్నం సుజాత, బి పద్మ, లక్ష్మీ పాల్గొన్నారు.

చీమకుర్తి: అంగన్‌వాడీ వర్కర్‌ను ట్రాక్టరుతో ఢీకొట్టి చంపిన వ్యక్తిని అరెస్టు చేయాలని అంగనవాడీ వర్కర్స్ యూనియన్(సిఐటియు) డిమాండ్ చేసింది. మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి.శారద, పి.నాగరత్నం, వీరమ్మ, సుభాషిణీ, నాగలక్ష్మి, వెంకటరమణమ్మ పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్‌పై

కఠిన చర్యలు తీసుకోవాలి

ఐద్వా, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

హాస్పిటల్ విది నిర్వహణలో ఉన్న నర్సింగ్ విద్యార్థినిపై అఘాయిత్యానికి పాల్పడిన తాలూకా పోలీసు స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న కోటిరెడ్డి పై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఐద్వా జిల్లా జిల్లా కార్యదర్శి కె.రమాదేవి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్ బాబు ఓ సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. మహిళలకు రక్షణగా నిలవాల్సిన హెడ్ కానిస్టేబులే నర్సింగ్ విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించి పోలీస్ శాఖ ప్రతిష్టను దిగజార్చాడన్నారు. ఓ కేసు నమోదు విషయంపై ప్రైవేట్ హాస్పిటల్ కు వెళ్ళిన కానిస్టేబుల్ కోటిరెడ్డి విధి నిర్వహణలో ఆసుపత్రి లిఫ్ట్ లో నర్సింగ్ విద్యార్థినితో అసభ్యంగా ప్రవర్తించటం సరైన పద్ధతి కాదన్నారు. జిల్లా ఎస్పి చొరవ తీసుకుని నిందితుడిని కఠినంగా శిక్షించాలని వారు కోరారు.

బాల్య వివాహాలు అరికట్టడానికి చర్యలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో బాల్య వివాహాలను అరికట్టడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి మండల స్థాయి అధికారులతో అభివద్ధి అంశాలపై కలెక్టర్ వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయ స్థాయిలో ప్రతి వివాహాన్ని ఆధార్ కార్డు ప్రకారం ఆ వివరాలను మహిళా పోలీసు నమోదు చేయాలన్నారు. సమావేశంలో జెసి కె. శ్రీనివాసులు, ట్రైనీ ఐఏఎస్ అధికారి శౌర్య పటేల్, సిపిఒ డి.వెంకటేశ్వర్లు, హౌసింగ్ పీడీ ఈ. పేరయ్య, ఐసిడిఎస్ పీడీ ధనలక్ష్మి, జిఎస్‌డబ్ల్యుఎస్ అధికారి ఉషారాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మంచినీటి ట్యాంకర్లు పంపించాలి

- సిపిఎం నగర కార్యదర్శి జి.రమేష్ డిమాండ్
- కార్పొరేషన్ కార్యాలయం వద్ద సిపిఎం నిరసన


నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగర పరిధిలోని 50 డివిజన్ జయ ప్రకాష్ కాలనీ ఎక్స్‌టెన్షన్‌కు మూడు రోజులకు ఒకసారి మంచినీటి ట్యాంకర్స్ పంపించాలని, పబ్లిక్ కళాయిల ద్వారా మంచి నీరు ఇవ్వాలని సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి జి.రమేష్ డిమాండ్ చేశారు. ఈ విషయమై ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి జి రమేష్ మాట్లాడుతూ కాలనీకి 7 రోజులకొకసారి మంచి నీటి ట్యాంకర్స్ వస్తున్నాయని, ఆ నీళ్లు చాలటం లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే మంచినీటి సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు. నిరసన అనంతరం మున్సిపల్ కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావును కలసి అర్జీ ఇచ్చారు. కాలనీని సందర్శించి సమస్య పరిష్కరించమని ఇంజనీరింగ్ అధికారులను మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో కాలనీవాసులు దార్ల సంపూర్ణ, ఎం కమలమ్మ, డి కోటమ్మ పాల్గొన్నారు.

ఆరోపణలు కాదు..పక్కా ఆధారాలు.!

లెట్రిన్ల స్కామ్‌పై స్వామి సమాధానం చెప్పాల్సిందే..: వరికూటి


మాట్లాడుతున్న వరికూటి

ప్రజాశక్తి-టంగుటూరు

కొండపి నియోజకవర్గంలో గత టిడిపి ప్రభుత్వంలో స్వచ్ఛభారత్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన మరుగుదొడ్లు గ్రామాలలో నిర్మించకుండానే ఎమ్మెల్యే డాక్టర్ స్వామి, అనుచరులు మరుగుదొడ్ల నిధులు రూ.22 కోట్లకు పైగా దోచుకున్నారని కొండపి నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి వరికూటి అశోక్‌బాబు ధ్వజమెత్తారు. మంగళవారం సాయంత్రం స్థానిక కొండపి రోడ్డులోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కొండపి మండలంలోని ఒక్క అనకర్లపూడి గ్రామంలోనే రూ.19.35 లక్షలు దుర్వినియోగమైన నిధుల ఆధారాల ప్రతులను అశోక్‌బాబు మీడియాకు అందజేశారు. నియోజకవర్గంలో నిరుపేదల నిధులు కాజేసిన ఎమ్మెల్యే స్వామి సమాధానం చెప్పేదాకా ఎంత దూరమైనా పోరాటం చేస్తానని, వదిలిపెట్టే ప్రసక్తే లేదని అశోక్ బాబు తేల్చి చెప్పారు. మండలంలోని రావివారిపాలెంలో హనుమాయమ్మ హత్య కుటుంబకక్షలతో జరిగితే మరుగుదొడ్ల స్కాం ఎక్కడ బయట పడుతుందో అని దానిని కూడా రాజకీయం చేసి పార్టీల రంగు పులిమిన నీచ సంస్కతి స్వామిది అని అశోక్‌బాబు విరుచుకుపడ్డారు. కార్యక్రమంలో వైసిపి ప్రచార విభాగం జిల్లా అధ్యక్షులు చింతపల్లి హరిబాబు, వైసిపి నాయకులు మేదరమెట్ల భరత్ రెడ్డి, పోకూరి కోటయ్య, ఏఎంసి డైరెక్టర్ టంగుటూరి రామకష్ణ, గుంతోటి శ్రీను పాల్గొన్నారు.